PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 164 | విజయవాడ, శుక్రవారం 19 జనవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 19 January 2024 | Rs

కేరళలో అతి తక్కువ పేదరికం

- ఎల్‌డిఎఫ్ హయాంలో భారీగా తగ్గిన వైనం
- ఆంధ్రప్రదేశ్‌లో 4.19 శాతం
- నీతి ఆయోగ్ నివేదిక

లోపలి పేజీలో..

సర్వం సిద్ధం

- విజయవాడలో నేడు అంబేద్కర్ మహాశిల్పం ఆవిష్కరణ
- సర్వాంగ సుందరంగా ముస్తాబయిన స్మృతివనం

లోపలి పేజీలో..

నిమ్మకూరులో ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న చంద్రబాబు

వైసిపి దుర్మార్గ పాలన

ఇక 83 రోజులే...

- వచ్చేది టిడిపి-జనసేన ప్రభుత్వమే
- 'రా... కదిలిరా' సభలో చంద్రబాబు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

వైసిపి పాలనలో ప్రతిఒక్కరూ నష్టపోయారని, రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.4 లక్షల నుండి రూ.6 లక్షల వరకూ భారం మోపారని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. 'రా... కదిలిరా' కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా గుడివాడ మల్లాయపాలెం వద్ద బుధవారం జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజల ఆదాయాలు పెరగలేదని, కానీ, దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా జగన్ ఎదిగారని తెలిపారు. ప్రజలకు రూ.10 పంచి వారిపై రూ 100 పన్నుల భారం మోపారని దుయ్యబట్టారు. విద్యుత్, బస్సు ఛార్జీలు, నిత్యావసరాలు, మద్యం ధరలను ప్రభుత్వం భారీగా పెంచిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధి పడకేసిందని, పోలవరం, రాజధాని ప్రాజెక్టులను ముంచేశారని విమర్శించారు. జాబ్ కేలండర్ ప్రకటించలేదని, ఒక్క డిఎస్‌సి కూడా నిర్వహించలేదని అన్నారు. అర్హతలేని వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తే ఎలా ఉంటుందో ఈ ఐదేళ్ల పాలన చూస్తే అర్థమవుతుందని పేర్కొన్నారు. వైసిపి దుర్మార్గపాలనకు 83 రోజులే గడువు ఉందన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలు విశ్రమించకుండా ఇంటింటికీ తిరిగి వైసిపి దుర్మార్గ పాలనను ప్రజలకు వివరించాలని కోరారు. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర సంపదతోపాటు ప్రజల ఆదాయాలను కూడా పెంచుతామన్నారు. పేదరికంలేని సమాజం నిర్మిస్తామని, పేదరికం నుంచి ప్రజలను బయటపడేసేందుకు వికాసం అనే కార్యక్రమాన్ని తీసుకొస్తామని అన్నారు. టిడిపి-జనసేన పొత్తుతో జగన్‌కు దడపుట్టిందని పేర్కొన్నారు. టిడిపి హయాంలో ప్రవేశపెట్టిన వంద సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారని విమర్శించారు. టిడిపి-జనసేన అధికారంలోకి వస్తే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఎన్‌టిఆర్‌కు నివాళులు

టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి.రామారావు 28వ వర్ధంతిని కృష్ణా జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ స్వగ్రామం నిమ్మకూరులో ఆయన విగ్రహానికి చంద్రబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వర్ల రామయ్య, కనకమేడల రవీంద్ర, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, పత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ నిధులు

రూ.లక్ష కోట్లు వెనక్కి

- అకౌంట్స్ ఎట్ ఎ గ్లాన్స్ నివేదిక వెల్లడి
- రైతులకు, వ్యవసాయ రంగానికి తీరని ద్రోహం : ఎఐకెఎస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేసి కార్పొరేట్లపరంగావించడమే కార్యక్రమంగా పెట్టుకున్న మోడీ సర్కార్ అసలు నైజం బయటపడింది. దేశంలోని రైతుల దుస్థితి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం ఏ స్థాయిలో వుందో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖే రూపొందించిన అకౌంట్ ఎట్ గ్లాన్స్ నివేదిక చూస్తే అర్థమవుతుంది. తాజాగా విడుదలైన ఈ నివేదిక ప్రకారం వ్యవసాయ మంత్రిత్వశాఖ గత ఐదేళ్లలో రూ.లక్ష కోట్లకు పైగా నిధులను ఖర్చు చేయకుండా మురగబెట్టి ఖజానాకు సరెండర్ చేసింది. 2022-23కు సంబంధించి 'అకౌంట్స్ ఎట్ ఎ గ్లాన్స్' పేరుతో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ఈ నివేదిక తయారుచేసింది. వ్యవసాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నీటిపారుదల విస్తరణ, లాభసాటి ధరలను నిర్ధారించడానికి, పరిశోధన, మద్దతు ధర కోసం రైతులు డిమాండ్ చేస్తున్న ఈ సందర్భంలోనే ఇంత భారీ మొత్తంలో నిధులు సరెండర్ చేయడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిధులను తిరిగి అప్పగించిన ప్రభావం ఈశాన్య రాష్ట్రాల, షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక, షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళికపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వ్యవసాయం, పశుసంవర్ధకం, ఆహార ప్రాసెసింగ్‌పై స్టాండింగ్ కమిటీ ఎత్తి చూపింది. గణాంకాలను నిశితంగా పరిశీలిస్తే సమస్య తీవ్రత అర్థమవుతుంది.

'2023-24 కేంద్ర బడ్జెట్‌లో ఈశాన్య రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకున్న హరిత విప్లవం ఒక ప్రధాన పథకంగా ప్రచారం చేసింది. 2021-22లో

రూ.6,747 కోట్ల కేటాయింపులు, 2022-23, 2023-24 బడ్జెట్‌లలో సున్నా కేటాయింపులు జరిగాయి. రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు కేటాయింపులు రూ.10,433 కోట్ల నుంచి రూ.7,150 కోట్లకు తగ్గాయి. ప్రధాన మంత్రి కిసాన్ సించాయ్ యోజన కోసం 2022-23 బడ్జెట్ అంచనాల్లో రూ.12,954 కోట్లుగా ఉన్న కేటాయింపులు 2023-24 బడ్జెట్‌లో రూ.10,787 కోట్లకు తగ్గించారు. ఎంతో ప్రచారంలో ఉన్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కూడా 2022-23 బడ్జెట్ నుంచి పెరగలేదు. కేటాయింపు రూ.60,000 కోట్లు. దాదాపు 12 కోట్ల మంది లబ్ధిదారులకు సంబంధించిన ప్రభుత్వ వాదనను తీసుకుంటే కనీసం రూ.72,000 కోట్లు కేటాయించాల్సి ఉంటుంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై కూడా 2022-23 బడ్జెట్ అంచనాలు రూ.15,500 కోట్లతో పోలిస్తే 2023-24 బడ్జెట్‌లో కేవలం రూ.13,625 కోట్లు కేటాయించారు. 2022-23 సవరించిన అంచనాలలో రూ.1,500 కోట్లుగా ఉన్న ముఖ్యమైన మార్కెట్ ఇంటర్వెన్షన్ అండ్ ప్రైస్ సపోర్టు స్కీమ్ కోసం 2023-24 బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన కనిపించలేదు. వ్యవసాయ పరిశోధన కోసం ఉద్దేశించిన రూ.842 కోట్లకు పైగా సరెండర్ చేశారు.

నిధులు వెనక్కి ఇలా (రూ.కోట్లలో)

సంవత్సరం	వెనక్కిచ్చిన మొత్తం
2018-19	21,043.75
2019-20	34,517.7
2020-21	23,824.53
2021-22	5,152.6
2022-23	21,005.13
మొత్తం	1,05,543.71

సరెండర్ చేసిన మొత్తాన్ని తిరిగి కేటాయించాలి : ఎఐకెఎస్

గత ఐదేళ్లలో మురగబెట్టిన రూ.లక్ష కోట్లకు పైగా నిధులను తిరిగి రైతుల సంక్షేమానికి వినియోగించాలని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్ ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ రైతులు, వ్యవసాయ ప్రయోజనాలకు ద్రోహం చేసే ఇటువంటి నేరపూరిత చర్యను క్షమించలేమని పేర్కొన్నారు. ఇది నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఆపదలో ఉన్న రైతుల పట్ల పూర్తి వ్యతిరేకతను, వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించాలనే వారి అసలు ఉద్దేశాన్ని బహిర్గతం చేస్తుందని విమర్శించారు. ఎఐకెఎస్ ఈ అసంబద్ధ విధానాన్ని ఖండిస్తుందని, తిరిగి నిధులను రైతుల సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. 'ఆపదలో ఉన్న రైతుల ఆత్మహత్యలు నిరాటంకంగా కొనసాగుతున్న తరుణంలో ఈ నేరపూరిత చట్టం వచ్చింది. వరి ఉత్పత్తిలో పెద్దయెత్తున తగ్గినట్లు నివేదికలు వస్తున్నాయి. సాధారణంగా వ్యవసాయం, అట్టడుగువర్గాల రైతుల సంక్షేమం కోసం సరెండర్ చేసిన మొత్తాన్ని తిరిగి కేటాయించాలి. వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి' అని పేర్కొన్నారు.

వెల్లువెత్తుతున్న సంఘీభావం

- రెండో రోజూ కొనసాగిన నిరవధిక దీక్షలు
- నేడు అంబేద్కర్ విగ్రహాల ఎదుట సత్యాగ్రహం

అంగన్‌వాడీలకు సంఘీభావం తెలియజేస్తున్న కార్మిక, కర్షక, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ సంఘాల నేతలు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు సంఘీభావం వెల్లువెత్తుతోంది. దీక్షలు రెండవరోజైన గురువారమూ కొనసాగాయి. విజయవాడ ధర్నాచౌక్‌లోని దీక్షా శిబిరానికి పెద్ద సంఖ్యలో వివిధ ప్రజా,కార్మిక సంఘాలకు చెందిన నేతలు, కార్యకర్తలతో పాటు సాధారణ ప్రజానీకం కూడా తరలివస్తున్నారు. నిరవధిక నిరాహార దీక్షల్లో ఉన్న నేతలకు తమ మద్దతు తెలియచేస్తున్నారు. దీంతో ధర్నా చౌక్‌లో ఉదయం నుండి సాయంత్రం వరకు సందడి వాతావరణం నెలకొంటోంది.సమ్మె ప్రారంభమై 38 రోజులు పూర్తయినా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల ఎదుట సత్యాగ్రహ దీక్షలు చేపట్టాలని అంగన్‌వాడీ సంఘాలు పిలుపునిచ్చాయి. సామాజిక న్యాయం పేరిట విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘాలు తెలిపాయి. ఈ మేరకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బారావమ్మ, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె లలితమ్మ, ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి విఆర్ జ్యోతిలు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో లక్ష మంది అంగన్‌వాడీలు సమ్మెలో వుంటే ఏ మాత్రం స్పందించని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు మహిళా సాధికారతను ఎలా సాధిస్తారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. విజయవాడ ధర్నాచౌక్‌లో గురువారం మద్దతు తెలియచేసిన వారిలో ఎపి వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, ఎపి పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ బాబురావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ఐద్వా రాష్ట్ర నాయకులు శ్రీదేవి, పిఓడబ్ల్యు నాయకులు ఝాన్సీ, న్యాయవాది ఎం లక్ష్మి, వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రూపాదేవి, నాయకులు పరంజ్యోతి, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు

మిగతా 2లో

వైసిపి నాలుగో జాబితా విడుదల

- చిత్తూరు ఎంపి అభ్యర్థిగా నారాయణ స్వామి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న ఎన్నికల్లో పోటీలో నిలిపే అభ్యర్థులకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాలుగో జాబితాను విడుదల చేసింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి విడుదల చేసిన ఈ జాబితాలో ఒక పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలను ప్రకటించారు. రాష్ట్ర ఎక్సయిజ్‌శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి కె నారాయణ స్వామిని చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థిగా నియమించారు. అలాగే అసెంబ్లీలకు సంబంధించి నెల్లూరు గంగాధర నియోజకవర్గం నుండి ఎన్ రెడ్డప్ప, శింగనమల నుండి ఎం వీరాంజనేయులు, నందికొట్కూరుకు డాక్టర్ దారా సుదీర్, తిరువూరుకు నల్లగట్ల స్వామిదాస్, మడకశిరకు ఈర లక్కప్ప, కొవ్వూరుకు తలారి వెంకట్రావ్, గోపాలపురానికి తానేటి వనిత, కనిగిరికి దద్దాల నారాయణయాదవ్‌ను నియోజకవర్గ ఇంచార్జీలుగా నియమించారు.

హైదరాబాద్‌లోని గోల్కొండ రిసార్ట్స్‌లో గురువారం సాయంత్రం జరిగిన ఏపిపిసిసి చీఫ్ వైఎస్ షర్మిల కుమారుడు రాజారెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధువరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి. చిత్రంలో వైఎస్ విజయమ్మ, జగన్ భార్య భారతి, బ్రదర్ అనిల్ తదితరులున్నారు.

సొంతింటి కలను సాకారం చేశాం

- సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదల సొంతింటి కలను సాకారం చేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. క్యాంప్ కార్యాలయం నుండి గురువారం 4.07 లక్షల మంది లబ్దిదారులకు పావలావడ్డీ రాయితీ రూ 46.90కోట్లను ఆయన బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలో జమచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 31.19 లక్షల మందికి ఇళ్లస్థలాలను ఇచ్చామని, అందులో 12.77లక్షల మంది లబ్దిదారులు ఇళ్లను నిర్మించుకుంటున్నారని తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటికే ఐదు లక్షలకు మందికి రూ 50 కోట్ల పైబడి ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31.19లక్షల మందికి ఇళ్ల స్థలాలను ఇస్తే అందులో 22లక్షల ఇళ్ల నిర్మాణం జరగుతోందని తెలిపారు. ప్రాంతాన్ని బట్టి ఇంటి విలువ సగటున రూ 2.5లక్షల నుంచి రూ15 లక్షల దాకా వుంటుందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి యూనిట్‌కు రూ 1.80 లక్షలు చొప్పున ఇవ్వడమే కాకుండా, ఉచితంగా ఇసుక సరఫరా ద్వారా రూ 15 వేలు, సిమెంట్, స్టీల్, మెటల్ ఫ్రేమ్స్, ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకు అందించడం ద్వారా రూ 40వేల లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఒక్కో ఇంటికి సగటున రూ 2.7 లక్షలు ఖర్చు అవుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలకు మరో లక్ష రూపాయలు ఖర్చు అవుతోందని తెలిపారు. ఇప్పటికే 8.6 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ షర్మిలా రెడ్డి, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సిఎస్ అజయ్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి ప్రజాక్షేత్రంలోకి జగన్

- ప్రాంతీయ సదస్సులతో పూరించనున్న ఎన్నికల శంఖారావం

లోపలి పేజీలో..

కేంద్ర కార్యాలయాలకు 22న ఒక పూట సెలవు

న్యూఢిల్లీ : అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ ఈ నెల 22న ఒక పూట సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయోధ్యలో జరిగే రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, కేంద్ర పారిశ్రామిక సంస్థల కార్యాలయాలన్నీ మధ్యాహ్నం 2.30 గంటల వరకు మూతపడి వుంటాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖ ఆదేశాలు జారీ చేసింది.

ప్రమాదంలో లౌకిక విలువలు : సిపిఎం

ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం రోజున కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఒక పూట సెలవు ప్రకటించడం, అలాగే ఈ కార్యక్రమానికి మొత్తంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించడం చూస్తుంటే మతపరమైన అంశాన్ని ప్రభుత్వం రాజకీయం చేయడం ఎక్కువైందని స్పష్టమవుతోందని సిపిఎం విమర్శించింది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలతో లౌకిక సూత్రాలకు, విలువలకు తీవ్ర ముప్పు ఏర్పడుతోందని పేర్కొంది. వీటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది.

నేటి నుంచి కులగణన

ఫిబ్రవరి 2 నాటికి ప్రక్రియ పూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శుక్రవారం నుంచి కులగణనను ప్రభుత్వం ప్రారంభించనుంది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు, బడుగు బలహీన తరగతులకు సామాజిక న్యాయం కల్పించే లక్ష్యంతో కులగణ చేపట్టనున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలశాఖ గతంలో వలంటీర్ల ద్వారా సేకరించిన డేటా ప్రకారం రాష్ట్రంలో గ్రామాల్లో 1,23,40,422 కుటుంబాలకు చెందిన 3,56,62,251 మంది నివాసం ఉంటున్నారు.

పట్టణ ప్రాంతాల్లో 44,44,887 కుటుంబాల్లో 1,33,16,091 మంది నివసిస్తున్నారు. మొత్తం 1.67 కోట్ల కుటుంబాలకు సంబంధించి 4.89 కోట్ల మంది ఉన్నారు. సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లు శుక్రవారం నుంచి ఉమ్మడిగా ప్రతి ఇంటికీ వెళ్లి కులగణన చేయనున్నారు. ఈ నెల 28లోపు కులగణన ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. ఏ ఇళ్లు అయినా నమోదుకాకపోతే ఈ నెల 29 నుండి ఫిబ్రవరి 2వ తేదీలోపు సచివాలయానికి వెళ్లి నమోదు చేయించుకునేలా షెడ్యూల్‌ను ప్రకటించింది. రాష్ట్రంలో మొత్తం 726 కులాలు వున్నట్లు అంచనా. ఈ 726 కులాలకు అదనంగా మరో మూడు కులాలు బేడ జంగం లేదా బుడగ జంగం, పిరమలై కల్లర్ (తేవర్), యలవ కులాలకు సంబంధించిన వారి వివరాలను వేరుగా అదర్స్ కేటగిరిలో సేకరించనున్నారు.

విహారయాత్రలో విషాదం

- గుజరాత్‌లో బోటు ప్రమాదం
- 14 మంది చిన్నారులతో సహా 16 మంది మృతి

అహ్మదాబాద్ : పశ్చిమ గుజరాత్‌లోని ఘోరం చోటుచేసుకుంది. వడోదరలోని సరస్సులో గురువారం జరిగిన బోటు ప్రమాదంలో 14 మంది చిన్నారులు, ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోయారు. మరణించిన, ప్రమాదానికి గురైన పిల్లలందరూ పదేళ్ల వయసువారేనని అధికారులు తెలిపారు. స్కూలు యాజమాన్యం నిర్వహిస్తున్న పిక్నిక్‌కు పిల్లలు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మిగిలిన వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. మరణించిన వారిలో ఒక టీచరు కూడా వున్నారు. ప్రమాదానికి గల కారణం తెలియరాలేదు. ఆ సమయంలో బోటులో 27మంది వున్నారని వడోదర మున్సిపల్ కమిషనర్ దిలీప్ రాణా నిర్ధారించారు. విషయం తెలిసిన వెంటనే ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, అస్వస్థతకు గురైన వారికి రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సాయాన్ని స్థానిక యంత్రాంగం అందించాలని ఆదేశించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

తమ్మినేని వీరభద్రం త్వరగా కోలుకోవాలి

- జనసేన అధినేత పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం త్వరగా కోలుకోవాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. వీరభద్రం అనారోగ్యానికి లోనయ్యారని తెలిసి బాధపడ్డానని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ్మినేనితో కొన్ని సందర్భాల్లో కలిసి చర్చించానని, తెలంగాణ ప్రాంత సమస్యలు, పేదలు, శ్రామికుల కష్టాలు బాగా తెలిసిన వ్యక్తి అని వెల్లడించారు. వారి కోసం నిలబడతారని పేర్కొన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

సిఐడి చీఫ్, ఎఎజిలపై ఫిర్యాదులను పరిశీలించండి

- డిజిపికి హోంశాఖ లేఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలోని నేర పరిశోధన విభాగం (సిఐడి) అధిపతి, అదనపు అడ్వకేట్ జనరల్‌పై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించాల్సిందిగా డిజిపిని రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి కోరారు. ఈ మేరకు ఈ నెల 14వ తేదీన రాసిన లేఖ తాజాగా వెలుగులోకి వచ్చింది. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో సిఐడి చీఫ్, అదనపు అడ్వకేట్ జనరల్ పలు సందర్భాల్లో చంద్రబాబుపై పలు వేదికలపై విమర్శలు చేయడంతో వారిద్దరిపై గవర్నరుకు అనేక ఫిర్యాదులు అందాయి. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వారిద్దరూ చర్చా వేదికల్లో పాల్గొనడంపై పార్టీ నేతలు, ఇతరులు నేరుగా గవర్నరును కలిసి ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆ ఫిర్యాదుల కాపీలను గవర్నరు కార్యాలయం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నుంచి రాష్ట్ర హోంశాఖకు పంపారు. వీటిని హోంశాఖ ముఖ్యకార్యదర్శి నేరుగా డిజిపికి పంపి, ఫిర్యాదులను అధ్యయనం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

జెసిజె పోస్టింగ్స్‌కు ముందు శిక్షణ

- హైకోర్టులో పిల్

ప్రజాశక్తి-అమరావతి

కొత్తగా జూనియర్ సివిల్ జడ్జి (జెసిజె)లుగా ఎంపికైన వారికి కనీసం ఏడాది కాలం శిక్షణ ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది. కొత్తవారికి పోస్టింగులు ఇచ్చే ముందు ఏడాది పాటు శిక్షణ ఇవ్వాలన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయలేదని న్యాయవాది తాండవ యోగేష్ ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించితే ఫలితం లేకపోయిందన్నారు. జెసిజెలుగా ఎంపికైన 20 మందికి ఏడాదిపాటు శిక్షణ ఇచ్చేలా ఉత్తర్వులివ్వాలన్నారు. విధి నిర్వహణలో అనేక అంశాల గురించి లా చదివేప్పుడు చెప్పరన్నారు. హైకోర్టు విభజన అయ్యాక 2021లో 62 మంది జెసిజెలుగా విధుల్లో చేరాక జ్యుడీషియల్ అకాడమీలో 6 వారాల శిక్షణ మాత్రమే ఇచ్చారని వివరించారు. ఇందులో న్యాయశాఖ కార్యదర్శి, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, రిజిస్ట్రార్ (విజిలెన్స్), రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్లను ప్రతివాదులుగా చేర్చారు.

'ఆంధ్రా' విసిగా ప్రసాద్‌రెడ్డిని తొలగించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రా యూనివర్సిటీ విసిగా అత్యంత వివాదాస్పదుడైన ప్రసాద్‌రెడ్డిని నియమించడం సరికాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేశారు. తక్షణమే ఆయన్ను విసి పదవి నుంచి తొలగించాలని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఐదు విశ్వవిద్యాలయాల ఉపకులపతులుగా వైసిపి అనుకూలమైన వారికే చోటు దక్కడం విచారకరమని పేర్కొన్నారు. ఎంపి విజయసాయిరెడ్డికి ప్రధాన అనుచరుడిగా, అత్యంత వివాదాస్పదుడిగా ఉన్న ప్రసాద్‌రెడ్డిని మరోసారి విసిగా నియమించడాన్ని తాము తీవ్రంగా తప్పుబడుతున్నామని తెలిపారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి అధ్యాపకులతో అతను సమావేశాలు నిర్వహించారని, వైసిపి అభ్యర్థికి ఓటు వేయకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరికలు జారీ చేశారని గుర్తుచేశారు. అయినా ఆయనపై చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నరు తక్షణమే జోక్యం చేసుకుని ప్రసాద్‌రెడ్డిని తొలగించి విశ్వవిద్యాలయాల్లో కుట్రపూరిత రాజకీయాలకు అస్కారమివ్వకుండా చూడాలని కోరారు. ఆయన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

వెల్లువెత్తుతున్న సంఘీభావం

(మొదటిపేజీ తరువాయి)

ఎవి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు రవీంద్రనాథ్, జి ఓబులేసు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ప్రసాద్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి రామన్న తదితరులు ఉన్నారు. నిరవధిక దీక్షల్లో ఉన్న అంగన్‌వాడీ వర్కర్ల సంఘాల నేతలు కె సుబ్బారావమ్మ, ఎన్ వాణిశ్రీ, రేఖా ఎలిజబెత్, టి గజలక్ష్మి, రేణుక, కారం రామలక్ష్మి, ఎం భూదేవి, జి కృపావరం, ఈ సరళాదేవి, ఎన్ సరోజమ్మ, వెంకట సుబ్బమ్మ, జె చంద్రకళ, వి ఆర్ జ్యోతి, జి భారతి, జె గంగాదేవిలను వారు పరామర్శించారు. ప్రభుత్వం దిగివచ్చేదాకా పోరాటాన్ని అంచెలుఅంచెలుగా ఉధృతం చేయాలని, అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటాలకు తమ సంపూర్ణ మద్దతు వుంటుందని తెలిపారు.



కర్నూలు జిల్లా పత్తికొండ ఐసిడిసి ప్రాజెక్టు అధికారికి షోకాజ్ నోటీసులకు సమాధానం ఇస్తున్న అంగన్‌వాడీలు

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో అస్వస్థతకు గురైన అంగన్‌వాడీ కార్యకర్తకు చికిత్స అందిస్తున్న వైద్యులు

విజయనగరంలో సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

చట్ట ప్రకారమే సమ్మె

- సమస్యలు పరిష్కరిస్తేనే సమ్మె విరమిస్తాం
- షోకాజ్ నోటీసులకు అంగన్‌వాడీల వివరణ
- రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

'చట్ట ప్రకారమే సమ్మె చేస్తున్నాం.. మా సమస్యలను తక్షణం పరిష్కరిస్తేనే ఆందోళనను విరమిస్తాం, అంతవరకూ ఆపే ప్రసక్తిలేదు.. షోకాజ్ నోటీసులకు ఇదే మా సమాధానం' అంటూ అంగన్‌వాడీలు సామూహికంగా వివరణ ఇచ్చారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 38వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగించారు. విధుల్లో చేరాలని ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులతో ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేశారు. ఐసిడిఎస్, సిడిపిఒ కార్యాలయాలను ముట్టడించారు. అనంతరం అధికారులకు వివరణ పత్రాలను అందజేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని భారీ ప్రదర్శన చేశారు. అనంతరం ధర్నా చేసి కార్యాలయంలో లేఖలను అందించారు. నాదెండ్లలో వ్యక్తిగత లేఖలతో ప్రదర్శన చేసి సిడిపిఒ కార్యాలయం ఎదుట బైఠాయించారు. వీరికి కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మద్దతు తెలిపారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో ఎపి మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.కుమార్ పాల్గొని సంఘీభావం తెలిపారు. మంగళగిరిలో అంగన్‌వాడీలు మోకాళ్లపై నిల్చుని, పెదనందిపాడులో తలపై కుర్చీలు పెట్టుకుని నిరసన తెలియజేశారు. పెదకాకాని, కొల్లిపర, దుగ్గిరాలలో సంతకాల సేకరణ చేపట్టారు. విశాఖలోని భీమిలిలో జిఒ 2 ప్రతులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. పెందుర్తిలో అంగన్‌వాడీల సమ్మెకు ఐద్వా, ప్రజానాట్యమండలి, పౌర సంఘం నాయకులు మద్దతు తెలిపారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో షోకాజ్ నోటీసులకు సమాధానమిచ్చారు. పరవాడలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. అల్లూరి జిల్లాలోని అడ్డతీగల, విఆర్.పురం, రాజవొమ్మంగి కేంద్రాల్లో మూకుమ్మడిగా షోకాజ్ నోటీసులకు సమాధానాలు ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో పిఒ నాగరాణి షోకాజ్ నోటీసులకు సామూహిక సమాధాన పత్రాలను తీసుకోకపోవడంతో ప్రాజెక్టు కార్యాలయం గోడకు అంటించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు, ముమ్మిడివరంలో ప్రభుత్వ షోకాజ్ నోటీసులకు అంగన్‌వాడీలు వివరణ ఇచ్చారు. ముమ్మిడివరం, మామిడికుదురులో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కాకినాడ జిల్లా పెద్దాపురం, పిఠాపురంలో ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు లిఖితపూర్వకంగా సమాధానాలు ఇచ్చారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలోని తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్ నిర్మల్ కుమారి కళ్లు తిరిగి పడిపోయారు. తోటి కార్యకర్తలు ఆమెను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స అందించారు. అనంతపురం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు తలపై చేతులు పెట్టుకుని నిరసన తెలిపారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట బైఠాయించి నిరసన కొనసాగించారు. విజయనగరం కలెక్టరేట్ నుంచి ఐసిడిఎస్ కార్యాలయం వరకు అంగన్‌వాడీలు ర్యాలీ చేపట్టారు. విజయనగరం, శృంగవరపుకోటలో సమ్మె శిబిరాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు సందర్శించి అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బొబ్బిలి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సాలూరులో కళ్లు, చెవులు, నోరు మూసుకుని, సీతంపేట, పాలకొండలో షోకాజ్ నోటీసులతో నిరసన తెలిపారు. సీతానగరంలో అంగన్‌వాడీలకు పలువురు సర్పంచులు ఆర్థిక సాయం అందించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో షోకాజ్ నోటీసులతో నిరసన ప్రదర్శన చేశారు. కర్నూలు జిల్లా పత్తికొండలో షోకాజ్ నోటీసులతో ప్రదర్శగా నిర్వహించి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సావిత్రికి సమాధాన పత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో నిరసన ప్రదర్శన, కనిగిరిలో ర్యాలీ చేపట్టారు. బాపట్ల, తూర్పుగోదావరి, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, సత్యసాయి జిల్లాల్లో ప్రభుత్వం పంపిన షోకాజ్ నోటీలకు వివరణలిస్తూ ఆయా మండలాల్లో సిడిపిఒ, ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో అంగన్‌వాడీ వేతనాల పెంపుదల ప్రకటించాలి

- దళిత, గిరిజన ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా అంగన్‌వాడీల పెంపుదలపై ప్రకటన చేయాలని దళిత, గిరిజన, ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయా సంఘాల నేతలు గురువారం లేఖ రాశారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేసి గత్యంతరం లేక నిరవధిక దీక్ష చేస్తున్నారని తెలిపారు. వీరంతా దళిత, గిరిజన బలహీనవర్గాలకు చెందిన ఆడపడుచులని, విగ్రహావిష్కరణలో వీరు కూడా పాల్గొనాల్సిన వారని వివరించారు. అంగన్‌వాడీల కోర్కెలు న్యాయమైనవని అన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత వేతనాలు సరిపోవడం లేదని తెలిపారు. రూ.26 వేలు వేతనం ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీల సమ్మె, నిరవధిక దీక్షకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ సభలో వారి వేతనాలపై ప్రకటన చేసి వారు సంతోషంగా ఇంటికెళ్లేలా చేయాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో అండ్ర మాల్యాద్రి (కెవిపిఎస్), జి క్రాంతి కుమార్ (ఎపిడికెఎస్), కరవది సుబ్బారావు (డిహెచ్‌పిఎస్), మేళం భాగ్యారావు (డిబిఎఫ్), పేరుపోగు వెంకటేశ్వరరావు (ఎపిఎంఆర్‌పిఎస్), మల్లెల వెంకట్రావు (మాలమహాసభ), చిట్టిబాబు (డిబిఎస్‌యు), కాసాని గణేష్ బాబు (దళిత జాగృతి సేన), జికెడి వరప్రసాద్ (పవర్ గ్రిడ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం), సిహెచ్ నాగేంద్ర (రెల్లి సంక్షేమ సంఘం) నల్లపు నీలాంబరం (భీమ్‌సేన సేవాదళ్), అల్లడి దేవకుమార్ (డిబిఆర్‌సి), జి రమణకుమారి (దళిత మహిళా సంఘం) ఉన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న తెలకపల్లి రవి

రామాలయ ప్రారంభం పేరుతో రాజకీయం

- 'రాజ్యాంగం-మతం-ప్రభుత్వ పాత్ర' సదస్సులో తెలకపల్లి రవి

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

అయోధ్య రామాలయ ప్రారంభాన్ని ఒక పార్టీకి పరిమితం చేసి రాజకీయం చేస్తున్నారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి అన్నారు. సిపిఎం కర్నూలు జిల్లా ఉద్యమ నిర్మాత తెలకపల్లి నరసింహయ్య ఐదవ వర్ధంతి కర్నూలులోని లలిత కళా సమితిలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రామాంజనేయులు అధ్యక్షతన 'రాజ్యాంగం - మతం - ప్రభుత్వ పాత్ర' అనే అంశంపై జరిగిన సదస్సులో తెలకపల్లి రవి మాట్లాడారు. సనాతన ఆచారాలను అధిగమించి సమన్యాయం కోసం సమున్నత కృషి చేసిన నరసింహయ్యను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. అజేయమైన స్ఫూర్తికి నరసింహయ్య నిదర్శనమని పేర్కొన్నారు. మతం అనేది దేశంలో క్లిష్టమైన సమస్యగా మారిందన్నారు. మహిళలపై అత్యాచారాలు, దాడులు గురించి కాకుండా అయోధ్య గురించి చర్చించే పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. రాముడితో, రామ భక్తులతో ఎవరికీ పేచీ లేదన్నారు. మనదేశ స్వభావంలోనే మిశ్రమత్వం ఉందని వివరించారు. హిందూ మతాన్ని అనుసరించడంలో తప్పు లేదని, హిందూ మతాన్ని మాత్రమే అనుసరించాలనడం సరికాదని తెలిపారు. మతం, రాజకీయం దేనిపని అవి చేసుకుంటే సమస్య లేదని, సమస్త విషయాలనూ మతంతో ముడిపెట్టడం వల్ల సమస్య వచ్చిందని విశ్లేషించారు. రామాలయం కట్టుకోమని చెప్పిన సుప్రీంకోర్టు తీర్పులోనే మసీదు కూల్చివేత దారుణమని చెప్పిందని గుర్తు చేశారు. మసీదు శిథిలాల మీద రామాలయం ఎలా కడతారని చాలామంది ఆచార్యులు వ్యతిరేకించారని తెలిపారు. అయినా, ప్రధాన మంత్రి మోడీ సకల లాంఛనాలతో పెద్ద పూజారి చేయాల్సిన పని చేస్తున్నారని, ఇది మతతత్వ రాజకీయంలో భాగమేనని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కార్యకర్తల వెన్ను తట్టి నిలబడాలని చెప్పిన గొప్ప వ్యక్తి నరసింహయ్య అని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి నిర్మల, కెవి నారాయణ, జి.రామకృష్ణ, పిఎస్ రాధాకృష్ణ, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, నరసింహయ్య కుమారులు చంద్రం, హరి, సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్, న్యూ సిటీ కార్యదర్శి రాముడు పాల్గొన్నారు. తొలుత నరసింహయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

మినిట్స్ కాపీ, ఒప్పంద జిఓలివ్వాలి

- మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమ్మె కాలపు ఒప్పందాలకు సంబంధించిన మినిట్స్ కాపీ, వేతనం చెల్లింపు జిఓలను తక్షణమే జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మికి యూని యన్ ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, కార్యదర్శి బి ముత్యాలరావు గురువారం లేఖ రాశారు. సమస్యల పరిష్కా రం కోసం డిసెంబరు 26 నుంచి జనవరి 10 వరకు 16 రోజులపాటు సమ్మె జరిగిందని, ఈ సందర్భంగా పలు దఫాలు మంత్రివర్గ ఉపసంఘంతో చర్చలు జరిగాయని వివరించారు. 10న జరిగిన తుది దశ చర్చల్లో అంగీకరించిన అంశాలకు సంబంధించి మినిట్స్ కాపీని 11వ తేదీకే ఇస్తామని మంత్రులు, అధికారులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఇవ్వకపోవటం కార్మికుల్లో ఆందోళనకు కారణమవుతుందని అన్నారు. సంక్రాంతి కానుక కింద ప్రతి కార్మికుడికీ చెల్లిస్తామన్న రూ.1000 ఇప్పటికీ అందించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. విలీన గ్రామ పంచాయతీ కార్మికులతోపాటు శానిటేషన్ వాహన క్లీనర్లకు నెలకు రూ.21 వేలుగా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కార్మికులు, శానిటేషన్ డ్రైవర్లకు రూ.24,500 వేతనంగా నిర్ణయిస్తూ జిఓలను ఒకట్రెండు రోజుల్లోనే జారీ చేస్తామని చర్చల సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిందని వివరించారు. ఇప్పటికీ జిఓలు జారీ చేయలేదని పేర్కొన్నారు. శానిటేషన్ వర్కర్స్, ఇంజినీరింగ్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.75 వేలు, ఎక్స్‌గ్రేషియో సాధారణ మృతికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.7 లక్షలు, దహన సంస్కారాలకు రూ.15 వేల నుంచి రూ.20 వేలకు పెంపు, సమ్మె కాలాన్ని రెగ్యులరైజ్ చేసి వేతనం చెల్లింపు, కేసుల ఎత్తివేత, జిఓ 30ను సవరించి జిఓ 11 ద్వారా ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించేందుకు సత్వరమే జిఓలు జారీ చేయాలని కోరారు. ఆలస్యం జరగటం వల్ల కార్మికుల్లో అశాంతి నెలకొనేందుకు దారి తీస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి జిఓలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

తపస్సు చేసినా చంద్రబాబు అధికారంలోకి రాలేరు

- విజయవాడ ఎంపి కేశినేని నాని

ప్రజాశక్తి - విజయవాడ

చంద్రబాబు తలకిందులుగా తపస్సు చేసినా 2024లో అధికారంలోకి రాలేరని విజయవాడ ఎంపి, వైసిపి నాయకులు కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. విజయవాడలో గురువారం జరిగిన ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లోకేష్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకే చంద్రబాబు కష్టపడుతున్నారని విమర్శించారు. పేదల పట్ల చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని నాని కోరారు.

25 నుంచి ప్రజాక్షేత్రంలోకి జగన్

- ప్రాంతీయ సదస్సులతో పూరించనున్న ఎన్నికల శంఖారావం
- ఆలోపు కొలిక్కిరానున్న అభ్యర్థుల ఎంపిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న సాధారణ ఎన్నికలకు అధికార వైసిపి ప్రత్యర్థుల కంటే వేగంగా పావులు కదుపుతోంది. ఇప్పటికే మూడు విడతలుగా 59 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసిన వైసిపి ఈ నెల 25 నాటికి దాదాపు అన్ని పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎవరెవరు బరిలో వుండనున్నారనే అంశాన్ని తేల్చనుంది. అభ్యర్థుల ఎంపిక పూర్తికాగానే రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో భారీగా ప్రాంతీయ సదస్సులను నిర్వహించనుంది. రీజనల్ కో-ఆర్డినేటర్ల ఆధ్వర్యంలో జరిగే ప్రాంతీయ సదస్సుల ద్వారా ఎన్నికల ప్రచారానికి వైసిపి శ్రీకారం చుట్టనుంది. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పోటీ చేసేందుకు అవకాశం దక్కని సిట్టింగులు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్యమైన నాయకులను ప్రతి నియోజకవర్గం నుండి కనీసంగా ఐదు వేల మందిని ఆహ్వానిస్తున్నారు. మొదటి సదస్సును ఈ నెల 25న భీమిలిలో నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నాయకులు హాజరుకానున్నారు. ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు, మేనిఫెస్టో అమలును వివరిస్తూ.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ద్వారా ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. టిడిపి పొత్తుల అంశంతోపాటు అభ్యర్థుల ఎంపికలో వెనుకబడి వున్నందున వైసిపి అభ్యర్థులు వేగంగా ప్రజల మధ్యకు వెళ్లేందుకు ఈ ప్రాంతీయ సదస్సులు దోహదం చేస్తాయని వైసిపి వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైసిపి ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ఫిబ్రవరిలో విచారించనుంది. వైఎస్ వివేకానంద హత్య కేసులో ముందస్తు బెయిల్ కోసం అవినాష్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గతేడాది జులై 18న విచారణ జరిగింది. తరువాత సెప్టెంబరు 11న సుప్రీంకోర్టు మరోసారి విచారణ జరిపింది. ఆ తరువాత ధర్మాసనం వద్దకు ఈ పిటిషన్ రాలేదు. జనవరి 16, 17, 18 తేదీల్లో విచారణకు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ సమాచారం ఇచ్చింది. అయినప్పటికీ గురువారం కూడా విచారణకు రాకపోవడంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం దృష్టికి సునీత తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తీసుకెళ్లారు. ముందస్తు బెయిల్‌కు సంబంధించిన పిటిషన్‌ను ఫిబ్రవరిలో విచారిస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం తెలియజేసింది. వివేకా హత్య కేసులో గతేడాది మే 31న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను వైఎస్ వివేకానంద కూతురు సునీతా రెడ్డి జూన్ 9న సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. జూన్ 19న అవినాష్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

మార్క్స్, లెనిన్‌లను విలన్లుగా చూపుతారా?

- 'గుంటూరు కారం'లో పేర్లను తొలగించాలి
- లేదంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం
- ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చరిత్ర నిర్మాతలైన కారల్ మార్క్స్, లెనిన్ పేర్లను 'గుంటూరు కారం' సినిమా లో విలన్‌లకు పెట్టి కించపరచడాన్ని ప్రజా సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా ఖండించింది. ఇందుకు నిరసనగా చిత్ర దర్శకులు త్రివిక్రమ్ బొమ్మను విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో ఐక్యవేదిక నాయకులు గురు వారం దగ్ధం చేశారు. విలన్లకు పెట్టిన పేర్ల ను తక్షణమే తొలగించకపోతే న్యాయ స్థానాన్ని సంప్రదించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రపంచ గతినే మార్చిన గొప్ప చరిత్ర నిర్మాత కారల్ మార్క్స్ అని తెలిపారు. దోపిడీ పీడనపై చిరు ప్రాయంలోనే ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం అనేక త్యాగాలు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దోపిడీ దారులకు సింహస్వప్నం, కార్మిక వర్గం దిక్సూచి మార్క్స్ అని అన్నారు. మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టారని తెలిపారు. 1917లో రష్యాలో విప్లవం సాధించి కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించి అతి తక్కువ కాలంలోనే ప్రపంచంలోనే వేగవంతంగా మానవాభివృద్ధి జరిగిన దేశం సోవియట్ రష్యా అని వివరించారు. రష్యా సహకారంతో భారతదేశం పారిశ్రామిక రంగంలో పురోగామి సాధించిందని, ఇటువంటి చరిత్రకారులను విలన్లుగా చూపించడం అత్యంత దుర్మార్గమైన అంశమని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డబ్బు సంపాదన పరమావధిగా చరిత్రను వక్రీకరించి ప్రజలను పక్కదారి పట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విలన్లకు పెట్టిన మార్క్స్, లెనిన్‌ల పేర్లను వెంటనే తొలగించాలని, చరిత్రను వక్రీకరించిన త్రివిక్రమ్‌పై ప్రభుత్వం చట్ట రీత్యా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాషువా సాంస్కృతిక వేదిక నాయకులు సుబ్బారెడ్డి, గుండు నారాయణ, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రసన్న కుమార్, ఎ అశోక్, కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, ఐద్వా రాష్ట్ర నాయకులు శ్రీదేవి, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డి సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు, నాయకులు వి శివనాగమణి, కోట కల్యాణ్, భీమిరెడ్డి కోటేశ్వరి, అప్పలస్వామి పాల్గొన్నారు.

విఒఎల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

- ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విఒఎల ఉపాధిని దెబ్బతీసే మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం కోరింది. ఈ మేరకు సెర్ప్ సిఇఒ ఇంతియాజ్‌ను గురువారం కలిసి యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రూపాదేవి, కె ధనలక్ష్మి వినతిపత్రం అందజేశారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విఒల మెర్జ్ ఆపాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని కోరారు. 15 సంఘాల లోపు ఉన్న విఒఎలకు వేతనాలు చెల్లించాలని, మెర్జ్ వల్ల ఉపాధి కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పొదుపు సంఘాలకు రూ.5 లక్షల వడ్డీ రాయితీ ఇవ్వాలని, రూ.20 లక్షల వరకు జిరో వడ్డీ వర్తింజేయాలని విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా సభ్యులతో బలవంతపు కొనుగోళ్లు చేయించొద్దన్నారు. సిఇఒను కలిసిన వారిలో యూనియన్ కోశాధికారి తిరుపతమ్మ, ఉపాధ్యక్షులు పరంజ్యోతి, కార్యదర్శి జె ఝాన్సీ ఉన్నారు.

గుడివాడలో ఉద్రిక్తత

- టిడిపి, వైసిపి పోటాపోటీ ర్యాలీలు

ప్రజాశక్తి-గుడివాడ (కృష్ణా జిల్లా)

టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గురువారం కృష్ణా జిల్లా గుడివాడలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్‌టిఆర్‌కు నివాళులర్పించేందుకు వస్తున్న టిడిపి, జనసేన కార్యకర్తలపై వైసిపి కార్యకర్తలు కవ్వింపు చర్యలకు దిగారని టిడిపి నేతలు ఆరోపించారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఎన్‌టిఆర్ స్టేడియం వద్దకు చేరుకోగానే అదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్‌కు నివాళు లర్పించేందుకు ఆ పార్టీ నేతలు బయలుదేరారు. మున్సిపల్ కార్యాలయం వద్ద టిడిపి-జనసేన, వైసిపి కార్యకర్తలు పరస్పరం ఎదురుపడ్డారు. దీంతో ఇరుగ్రూపుల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. కొంతసేపటి తర్వాత అక్కడి నుంచి ఎమ్మెల్యే వెనుదిరిగి వెళ్లిపోవడంతో ఇరుగ్రూపులు శాంతించాయి. అనంతరం టిడిపి నేతలు ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంతకుముందు పోలీసులు టిడిపి ర్యాలీని అరగంటపాటు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తమకు అనుమతిచ్చిన సమయంలోనే ర్యాలీ నిర్వహిస్తామని ఆ పార్టీ నేతలు పట్టుబట్టారు. కొడాలి నానికి అనుమతిచ్చి.. తమను ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులను నిలదీశారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వెనిగండ్ల రాము రోడ్డుపై బైఠాయించారు.

లడ్డూలను తయారు చేస్తున్న శ్రీవారి సేవకులు

అయోధ్యకు శ్రీవారి లడ్డూ ప్రసాదం

ప్రజాశక్తి-తిరుమల

అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని టిటిడి పంపనుంది. దీంతో పాటుగా మరో లక్ష లడ్డూలను తయారు చేసి అయోధ్యకు పంపాలని టిటిడి పాలకమండలి నిర్ణయించింది. ఆ మేరకు తిరుమలలోని బూందీపోటులో 25 గ్రాముల బరువుతో లక్ష లడ్డూలు తయారీని పోటు కార్మికులు ప్రారంభించారు. సిద్ధమైన లడ్డూలను ట్రేలలో పేర్చి వాహనంలో సేవాసదన్‌కు చేర్చుతున్నారు. ఐదు రోజులపాటు తాజాగా ఉండేలా 21 వ తేదీకి చేరేలా ఈ లక్ష లడ్డూలను విమానంలో ఆయోధ్యకు టిటిడి పంపనుంది.

గ్రామాభివృద్ధిలో సర్పంచులు 'కీ'లకం

- వర్క్‌షాపులో కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి)

గ్రామాభివృద్ధిలో సర్పంచులు కీలకమని, రాబోవు రోజుల్లో సర్పంచులు సలహాలు ఇచ్చేలా ఉండాలని కేంద్ర పంచాయతీరాజ్ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ అన్నారు. తిరుపతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయ ఆడిటోరియంలో 'ఆరోగ్యకర భవిష్యత్ దిశగా ఆరోగ్యకర గ్రామం' అనే అంశంపై మూడు రోజుల జాతీయ వర్క్‌షాపును మంత్రి పాటిల్ గురువారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామ సర్పంచుల్లో ఆత్మవిశ్వాసం నిండుగా ఉండాలని, అభివృద్ధి అనే భవంతిలో 'కీ'లాంటివాడని అన్నారు. గ్రామాల్లో సర్పంచులు, స్వయం సహాయక మహిళా సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అయినా ఇంకా ఎన్నో గ్రామాలు అభివృద్ధి చెందాల్సి ఉందని తెలిపారు. రూ. రెండు వేల కోట్లతో జలజీవన్ మిషన్ పథకం కింద గ్రామాల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తున్నారన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి బి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పంచాయతీలపై ప్రత్యేక శ్రద్ధపెట్టారని తెలిపారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, కమిషనర్ సూర్యకుమారి, ఉమ్మడి జిల్లా జడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, సిఇఒ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్వం సిద్ధం

- నేడు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, స్మృతివనాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి- విజయవాడ

125 అడుగుల అంబేద్కర్ విగ్రహం

విజయవాడ నగరంలోని స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనం పనులు పూర్తయ్యాయి. ఇందుకోసం రూ.400 కోట్లు ఖర్చు చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 18 ఎకరాల విస్తీర్ణంలో సామాజిక న్యాయ మహా శిల్పం పేరుతో అత్యంత ప్రతిష్టాత్మకంగా 81 అడుగుల వేదికపై 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అంటే, విగ్రహం ఎత్తు 206 అడుగులు అవుతుంది. విగ్రహ ప్రతిష్ట ప్రాంగణంలో ఆడిటోరియం, అంబేద్కర్ జీవిత కాలంలో వినియోగించిన వస్తువులతో మ్యూజియం, లేజర్ షో వంటి అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన డిజైనర్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులు నిర్వహించారు. విగ్రహం కింది భాగంలో గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు ఫస్ట్ ఫ్లోర్‌ను 2,250 చదరపు అడుగుల విస్తీర్ణంలో, సెకండ్ ఫ్లోర్‌ను 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. వీటిలో నాలుగు ఎసి హాళ్లను ఏర్పాటు చేశారు. ఒక్కో హాలు విస్తీర్ణం నాలుగు వేల చదరపు అడుగులు. ఓ హాలులో అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన చిత్రాలను ప్రదర్శించేలా మిని థియేటర్‌ను నిర్మించారు. మిగిలిన హాళ్లలో అంబేద్కర్ బాల్యం, విద్య, ఉద్యోగం, రాజకీయ జీవితం, పోరాటం, రాజ్యాంగ నిర్మాణంలోని ఘట్టాలకు సంబంధించిన ఛాయ చిత్రాలను, వస్తువులను ప్రదర్శించేందుకు మ్యూజియంను ఏర్పాటు చేశారు. ఒక హాలులో అంబేద్కర్‌కు దక్షిణ భారతదేశంతో ఉన్న అనుబంధాన్ని డిస్‌ప్లే ఉంటుంది. విగ్రహం బేస్ కింది భాగంలో, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్‌లు ఉన్నాయి. ఇందులో ఓ సినిమా హాలు, మిగిలిన మూడు హాళ్లలో అంబేద్కర్ చరిత్ర తెలిపే డిజిటల్ మ్యూజియం ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని షూ దగ్గర నుంచి బెల్ట్ వరకు హనుమాన్ జంక్షన్ వద్ద శిల్పి ప్రసాద్ ఆధ్వర్యంలో కాస్టింగ్ చేశారు. మిగిలిన భాగాన్ని ఢిల్లీ నుంచి వచ్చిన వారు రూపొందించారు. స్మృతివనాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. బెంగళూరులోని బొటానికల్ గార్డెన్‌తోపాటు హైదరాబాద్ తదితర ప్రాంతాలను సందర్శించి, అక్కడి బృందావనాల రూపురేఖలను పరిశీలించి వాటి ఆధారంగా అత్యుత్తమ ల్యాండ్ స్కేపింగ్ ప్రణాళికతో అంబేద్కర్ స్మృతివనాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. కడియం నర్సరీ నుండి మొక్కలను తీసుకొచ్చి ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ దాదాపుగా 500 మందిపైగా కార్మికులు వీటి పనులు పూర్తి చేసేందుకు శ్రమించారు. రాష్ట్రం నుండే కాకుండా దేశ వ్యాప్తంగా సందర్శకులు సందర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ దాదాపు వేలాదిమంది పర్యాటకులతో అతి పెద్ద పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకొని చరిత్ర పుటల్లో నిలిచేలా దీనిని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం చెబుతోంది. శుక్రవారం నాలుగు గంటలకు నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో బహిరంగ సభ జరగనుంది. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతివనాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత, ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు నగరంలోని వివిధ కూడళ్లలో ఎల్ఇడి స్క్రీన్లను ఏర్పాటు చేశారు.

ప్రతి జిల్లాకు హెలిప్యాడ్ ఏర్పాటు లక్ష్యం

- మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి
- వేడుకగా వింగ్స్ ఇండియా 2024 ప్రారంభం

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ప్రతీ జిల్లాలో ఒక హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా అన్నారు. వచ్చే ఆరేళ్లలో విమానయాన ప్రయాణికుల రెట్టింపు కానుందని ఆయన అంచనా వేశారు. విమానాల కొనుగోళ్లలో అమెరికా, చైనా తర్వాత భారత్ అతిపెద్ద దేశంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన వింగ్స్ ఇండియా 2024 ఏవియేషన్ ప్రదర్శనను గురువారం మంత్రి జ్యోతిరాధిత్య లాంచనంగా ప్రారంభించారు. ఎయిరిండియా ఎయిర్‌బస్ ఎ350ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి వికె సింగ్, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జ్యోతిరాధిత్య మాట్లాడుతూ.. దేశంలో 15 శాతం మహిళలు పైలట్లు, కెప్టెన్లుగా ఉన్నారని.. ఇది ప్రపంచంలోనే అధికమన్నారు. ఇటీవల డ్రోన్లకు ఎంతో డిమాండ్ పెరిగిందన్నారు. గతేడాది 2023లో 15.3 కోట్లుగా నమోదయిన దేశీయ విమానయాన ప్రయాణికుల సంఖ్య.. 2030 నాటికి 30 కోట్లకు చేరుకుంటుందని మంత్రి జ్యోతిరాధిత్య అంచనా వేశారు. 2047 నాటికి ఈ రంగాన్ని 20 లక్షల డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

2,840 కొత్త విమానాలు అవసరం : ఎయిర్‌బస్

వచ్చే 20 ఏళ్లలో భారత్‌కు 2,840 కొత్త విమానాలు, 41,000 మంది పైలట్‌లతో పాటు 47,000 మంది సాంకేతిక సిబ్బంది అవసరం అవుతుందని ఎయిర్‌బస్ ఇండియా అండ్ సౌత్ ఏషియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ రెమి మైలార్డ్ అన్నారు. వింగ్స్ ఇండియా ప్రదర్శన వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెమి మాట్లాడుతూ.. ఎయిర్‌బస్ ప్రస్తుతం భారత్ నుంచి 750 మిలియన్ డాలర్ల వ్యాపారాన్ని కలిగి ఉండగా.. దశాబ్దం చివరి నాటికి భారతదేశం నుండి 1.5 బిలియన్ డాలర్లకు రెట్టింపు అవుతుందని ఆయన అంచనా వేశారు.

బోయింగ్‌కు ఆకాశ ఎయిర్ భారీ ఆర్డర్

విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ గురువారం బోయింగ్‌తో భారీ ఒప్పందం కుదుర్చుకుంది. బోయింగ్ '737 మ్యాక్స్' మోడల్‌కు చెందిన 150 విమానాల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చింది. తన సేవల విస్తరణలో భాగంగా ఈ ఒప్పందం కుదుర్చుకుంది. దేశీయ, అంతర్జాతీయంగా కొత్త మార్గాల్లో సర్వీసులను ప్రారంభించేందుకు వీటిని వినియోగించనున్నట్లు తెలిపింది. తాజా ఆర్డర్‌తో కలిపి మొత్తం విమానాల సంఖ్య 226కు చేరనుంది. ఇప్పటి వరకు దేశీయంగానే సేవలందిస్తున్న ఆకాశ ఎయిర్ త్వరలోనే అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించనుంది. ఇందుకు గతేడాదే అనుమతులు పొందింది.

106 దేశాల నుంచి రాక..

పౌర విమానయాన శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరగనున్న ఈ ప్రదర్శనకు ప్రపంచ దేశాల నుంచి ఆ రంగం ప్రతినిధులు హాజరవుతున్నారు. 106 దేశాల నుంచి 1500 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని నిర్వాహకులు వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 విమానంతో పాటు భారీ విమానాలు, చార్టెడ్ ఫ్లైట్లు, హెలికాప్టర్లు, డ్రోన్లను ప్రదర్శించారు. చివరి రెండు రోజులు 20, 21 తేదీల్లో సందర్శకులను అనుమతిస్తారు. టికెట్ ధర రూ.750గా నిర్ణయించారు. బుక్‌మై షో యాప్ ద్వారా ఈ టికెట్లను కొనుగోలు చేసుకోవడానికి వీలుంది. భారత వాయుసేనకు చెందిన సారంగ్ బృందం నిర్వహించిన ప్రత్యేక విన్యాసాలు చూపరులను ఆకర్షిస్తున్నాయి.

21న 'మండలిలో మాస్టారు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - గుంటూరు

శాసనమండలి సభ్యునిగా మండలిలో 16 ఏళ్లపాటు విఠపు బాలసుబ్రహ్మణ్యం చేసిన ప్రసంగాలతో రూపొందించిన 'మండలిలో మాస్టారు' పుస్తకావిష్కరణ సభ గుంటూరులోని ఎన్‌జిఒ హోంలో ఈ నెల 21న ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఈ మేరకు కరపత్రాలను యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లుతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి, బలహీన వర్గాల సమస్యలు తదితర అంశాలపై శాసన మండలిలో బాలసుబ్రహ్మణ్యం ప్రస్తావించారని, ఆయా ప్రసంగాలను ప్రజలందరికీ అందించాలనే ఉద్దేశంతో పుస్తకంగా రూపొందించామని చెప్పారు. పుస్తకావిష్కరణ సభకు శాసనమండలి ఛైర్మన్ కె.మోషన్ రాజు, ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, పి.రఘువర్మ, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం జెవివి ఆధ్వర్యంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై సదస్సు జరుగుతుందని చెప్పారు. కరపత్రం ఆవిష్కరణలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, జెవివి జిల్లా కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాజీవ్ కుమార్ మీనా

22 నుంచి విశాఖలో ఆలిండియా పోలీస్ కమాండో పోటీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

14వ ఆలిండియా పోలీస్ కమాండో కాంపిటీషన్స్ - 2024 పోటీలు ఈ నెల 22 నుంచి 30 వరకూ జరగనున్నాయని గ్రేహౌండ్స్ అడిషనల్ డిజిపి రాజీవ్ కుమార్ మీనా తెలిపారు. విశాఖ కాపులుప్పాడలోని గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. 22న ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత, 30న ముగింపు వేడుకకు డిజిపి కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి 23 జట్లు పాల్గొంటాయన్నారు. అందులో 16 రాష్ట్ర స్థాయి జట్లు, ఏడు కేంద్ర పోలీసు సంస్థల జట్లు ఉంటాయని వెల్లడించారు. సుమారు 750 నుంచి 800 మంది సభ్యులు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. అన్ని జట్లూ నేవిగేషన్, స్కిల్ టెస్ట్, ప్లానింగ్ అండ్ ప్రెజెంటేషన్, ఫిజికల్, ఫైరింగ్ విభాగాల్లో పోటీల్లో పాల్గొంటాయని వివరించారు. అల్ ఇండియా స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు సభ్యుల బృందం విజేతలను నిర్ణయిస్తుందని తెలిపారు. మీడియా సమావేశంలో గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ డిఐజి కె ప్రవీణ్, గ్రూప్ కమాండర్ ఆపరేషన్స్ వి విద్యాసాగర్ నాయుడు, గ్రూప్ కమాండర్ అడ్మిన్ జి బిందుమాధవ్, వెల్ఫేర్ కమాండర్లు డి ఉదయ్ భాస్కర్, పి బిజోయో పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణ
విప్లవ సారథి లెనిన్ జీవితం - కృషి
కామ్రేడ్ లెనిన్
శత వర్ధంతి
సందర్భంగా
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ప్రజాశక్తి బుక్‌హౌస్ సంయుక్తంగా
వెల : 150/-
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రజాశక్తి బుక్‌హౌస్
వివరాలకు : 8331012030, 9490099057



లెనిన్ శత వర్ధంతి
సందర్భంగా
ప్రజాశక్తి ప్రచురించిన గ్రంథాలు 30% తో ప్రత్యేక తగ్గింపు

జనవరి 21 నుండి ఫిబ్రవరి 21 వరకు

1.	మహిళల ఉద్ధరణ - వి.ఐ.లెనిన్	80/-
2.	మార్క్సిజం - మూడు మూలాధారాలు - మూడు భాగాలు - వి.ఐ.లెనిన్	50/-
3.	సామ్రాజ్యవాదం - పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ - వి.ఐ.లెనిన్ (ప్రభాత్ పట్నాయక్ ముందుమాటతో)	60/-
4.	రష్యన్ సోషల్ డెమాక్రాట్ల కర్తవ్యాలు - వి.ఐ.లెనిన్	20/-
5.	1905: రష్యా తొలి విప్లవం - రక్తసిక్త ఆదివారం - వి.ఐ.లెనిన్	25/-
6.	లెనిన్ సంకలిత రచనలు - 8 భాగాలు ఒక్కో సంపుటం	50/-
7.	నీలం నోట్‌బుక్ (లెనిన్ ప్రవాస జీవితం) - ఇమ్మాన్యూల్ కజకేవిచ్	150/-
8.	లెనిన్ కావ్యం - మయకోవస్కి (అనువాదం : మహాకవి శ్రీశ్రీ)	30/-
9.	రెడ్ అక్టోబర్ - రష్యన్ విప్లవం - ఇర్ఫాన్ హబీబ్ తదితరులు (అక్టోబర్ విప్లవం శతజయంతి సందర్భంగా)	150/-
10.	విముక్తికి బాటలు వేసిన విప్లవం - ఐజాజ్ అహ్మద్ తదితరులు (అక్టోబర్ విప్లవం శతజయంతి సందర్భంగా)	75/-
11.	లెనినిజం - పునాదులు - స్టాలిన్	130/-
12.	బోల్షివిక్ పార్టీ సంగ్రహ చరిత్ర (1938లో సిపిఎస్‌యు ఆమోదించింది)	250/-
13.	సిపిఐ (ఎం) దృష్టిలో స్టాలిన్ పాత్ర	75/-
14.	గతితార్కిక - చారిత్రక భౌతికవాదం - స్టాలిన్	30/-
15.	స్టాలిన్ యుగం - అన్నా లూయీ స్ట్రాంగ్	40/-
16.	రష్యన్ విప్లవం - అదెలా జరిగింది?	80/-
17.	విప్లవ సందేశం - ప్రిన్స్ క్రోపాట్కిన్	25/-
18.	సోషలిజం కోసం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం - ఓ విహంగ వీక్షణం - ఆర్. అరుణ్ కుమార్	80/-
19.	ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం దాని పరిణామం - చంద్రపుల్లారెడ్డి, మానికొండ సుబ్బారావు	250/-

PSBH
ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీల్లో
వివరాలకు : 9490099057, 9490099061

విద్యుదాఘాతంతో తండ్రీకుమారుడు మృతి

- పొలంలో మోటారు మరమ్మతులు చేస్తుండగా ఘటన

ప్రజాశక్తి-నార్పల (అనంతపురం జిల్లా)

భయపరెడ్డి (ఫైల్)

రాజారెడ్డి (ఫైల్)

అనంతపురం జిల్లా నార్పల మండల పరిధిలోని జగంరెడ్డిపల్లి గ్రామంలో గురువారం ఉదయం తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. పొలంలో మోటారు మరమ్మతు నిమిత్తం వెళ్లిన తండ్రీకుమారుడు విద్యుదాఘాతంతో మరణించారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. నార్పల మండలం జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భయపరెడ్డి (43) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన కుమారుడు రాజారెడ్డి (17) హైదరాబాద్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. సంక్రాంతి సెలవులు కావడంతో ఇటీవల ఇంటికి వచ్చారు. గురువారం ఉదయం తండ్రీకొడుకు కలిసి నరసాపురం గ్రామ సమీపంలోని వారి సొంత పొలంలో వేరుశనగ పంటకు నీరు పెట్టడానికి వెళ్లారు. వ్యవసాయ పంపుసెట్ మోటార్‌కు నీటి తడి తగిలి పాచి పట్టడంతో దానిని శుభ్రం చేసేందుకు భయపరెడ్డి ప్రయత్నించారు. ఆ మోటార్‌కు కరెంటు వైర్లు తగలడంతో అది పట్టుకోగానే విద్యాదాఘాతానికి గురై కిందపడ్డారు. దీనిని చూసిన రాజారెడ్డి తండ్రిని కాపాడుకోవాలన్న ఉద్దేశంతో ఆయనను పట్టుకున్నాడు. దీంతో షాక్‌కు గురై అక్కడికక్కడే ఇద్దరూ మరణించారు. తోటి రైతులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. భయపరెడ్డి పెద్ద కుమారుడు సంతోష్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప డిమాండ్ చేశారు.

అంధ బాలికపై అత్యాచారం దారుణం : ఎన్‌పిఆర్‌డి

ప్రజాశక్తి - విశాఖపట్నం

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం డోకిపర్రులో బుధవారం తొమ్మిదేళ్ల దళిత అంధ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టడం దారుణమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు తెలిపారు. ఈ అఘాయిత్యాన్ని గురువారం ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన బాలిక తల్లిదండ్రులు కొంత కాలం క్రితం గుంటూరుకు వలస వచ్చారని, వారంతా బుధవారం పనులకు వెళ్లిన సమయంలో మేడికొండూరుకు చెందిన షేక్ నాగూల్ మీరా అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి బాలికను తీసుకెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టాడని తెలిపారు. నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగ బాలికలు, మహిళలకు రక్షణ కొరవడడంపై ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత అంధ బాలికను ప్రభుత్వం అన్ని విధాలా అదుకోవాలని, నిర్భయ సహాయ నిధి అందజేయాలని కోరారు.

ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ నూతన ఆఫీసు బేరర్ల ఎన్నిక

లక్ష్మీ నారాయణ గుప్తా, ఛైర్మన్

మంజీత్ బుచా వైస్ ఛైర్మన్

హైదరాబాద్ : ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ నూతన ఆఫీసు బేరర్ల ఎన్నిక జరిగింది. 2024 ఏడాదికి గాను ఛైర్మన్‌గా లక్ష్మీ నారాయణ గుప్తా, వైస్ ఛైర్మన్‌గా మంజీత్ బుచా, సెక్రటరీగా శిల్పా బంగ్, ట్రెజరర్‌గా పవన్ కంకణి ఎన్నుకోబడ్డారు. సభ్యులుగా తంగిరాల లలితా దేవి, అక్షిత సురాణా, ఎ కార్తిక్, ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాజవోలు వెంకట రమణ, మహదేవ్ తిరునగరి ఎన్నికయ్యారు. ఐసిఎస్ఐలో 72,000 మంది సభ్యులు, 2 లక్షల మంది విద్యార్థులు సభ్యత్వం కలిగి ఉన్నారని ఆ సంస్థ తెలిపింది.

క్యాలండర్ ఆవిష్కరణ



1924 జనవరి 21
2024 జనవరి 21
కామ్రేడ్ లెనిన్
శత వర్ధంతి
సందర్భంగా
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ప్రజాశక్తి బుక్‌హౌస్ సంయుక్తంగా
క్యాలండర్ ఆవిష్కరణ
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రజాశక్తి బుక్‌హౌస్
వివరాలకు : 8331012030, 9490099057
PSBH

ఫారం ఎ
బహిరంగ ప్రకటన
(దివాలా మరియు దివాలాబోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రీసోల్యుషన్ ప్రాసెస్ ఫర్ కార్పోరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్) రెగ్యులేషన్స్, 2016 రెగ్యులేషన్ 6 క్రింద)
పయనీర్ గ్యాస్ పవర్ లిమిటెడ్ క్రెడిటార్ల దృష్టికి

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ రుణగ్రహీత పేరు	పయనీర్ గ్యాస్ పవర్ లిమిటెడ్
2.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క విలీనం తేది	17.09.2009
3.	కార్పొరేట్ రుణగ్రహీత అధికారం క్రింద విలీనం/నమోదు చేయబడింది	కంపెనీల రిజిస్ట్రార్, హైదరాబాద్
4.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క కార్పొరేట్ గుర్తింపు నంబరు	U40105TG2009PLC065108
5.	కార్పొరేట్ రుణగ్రత యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా) చిరునామా	3వ అంతస్తు, ప్లాట్ నం.13, ఫేజ్-3, రోడ్డు నం.82, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500 033, తెలంగాణ, ఇండియా.
6.	కార్పొరేట్ రుణగ్రతకి సంబంధించి దివాలా ప్రారంభమైన తేది	తేది 12.01.2024 కంపెనీ పిటీషన్ నం.సిపి (ఐబి) నం.164/7/హెచ్‌డిబి/2021 లో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్, హైదరాబాద్ ఆర్డరు ద్వారా ఆర్డరు 18.01.2024న
7.	దివాలా తీర్మానం ప్రక్రియ మూసివేసే అంచనా తేది	అందుకోబడింది దివాలా ప్రారంభ తేది నుండి 180 రోజులు అనగా.. 10.07.2024
8.	వృత్తిసంబంధమైన తీర్మానం మధ్యంతరంగా వ్యవహరించే వృత్తిసంబంధమైన దివాలా పేరు మరియు నమోదు సంఖ్య	పేరు : బ్రైట్ స్టార్ రిసొల్యూషన్ ప్రొఫిషినల్స్ ఎల్‌ఎల్‌పి Reg. No: IBBI/IPE-0158/IPA-3/2023-24/50072
9.	బోర్డ్‌తో నమోదుకాబడిన మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానం చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా : 414, ఎ-బ్లాక్, ఉషా ఎన్‌క్లేవ్, నవోదయ కాలనీ, శ్రీనగర్ కాలనీ ఎక్స్‌టెం, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్-500073, తెలంగాణ, ఇండియా. E-mail Id: ramgandluri@gmail.com
10.	మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానంతో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఉపయోగించుటకు చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా : 710, ఎ బ్లాక్, ఉషా ఎన్‌క్లేవ్, నవోదయ కాలనీ, శ్రీనగర్ కాలనీ ఎక్స్‌టెం, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073, తెలంగాణ, ఇండియా. E-mail:brightstaripe@gmail.com, pioneergascirp@gmail.com
11.	దావాలు దాఖలు చేయుటకు చివరి తేది	01.02.2024 అనగా.. ఆర్డరు కాపీ రసీదు తేది నుండి 14 రోజులు
12.	రుణదాతల తరగతులు, ఏవైనా, మధ్యంతర తీర్మానం వృత్తిసంబంధమైన వాటి ద్వారా తెలిసినవి, సెక్షన్ 21 యొక్క సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాస్ (బి) క్రింద	వర్తించదు
13.	క్లాస్‌లో రుణదాతల యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించి దివాలా నిపుణులుగా గుర్తించిన పేర్లు (ప్రతి తరగతి కొరకు మూడు పేర్లు)	వర్తించదు
14.	(ఎ) సంబంధిత ఫారాలు (బి) అధీకృత ప్రతినిధుల వివరాలు ప్రతినిధులు లభ్యమయ్యేది:	వెబ్ లింక్ :https://ibbi.gov.in/downloadform.html భౌతిక చిరునామా : వర్తించదు

12.01.2024న పయనీర్ గ్యాస్ పవర్ లిమిటెడ్ కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్‌ను ప్రారంభించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించినట్లు నోటీసు ఇవ్వబడింది. పయనీర్ గ్యాస్ పవర్ లిమిటెడ్ రుణదాతలను ఇక్కడ పిలువడమేమనగా ఎంట్రీ నం. 10కి ఎదురుగా ఉండి చిరునామాగా పేర్కొన్న ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫిషనల్‌కు 01.02.2024న లేదా ముందే వారి దావాల రుజువులను దాఖలు చేయుటకు కోరడమైనది.
ఆర్థిక రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా మాత్రమే రుజువుతో సమర్పించాలి. ఇతర రుణదాతలు వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా రుజువుతో క్లెయిమ్‌లను సమర్పించవచ్చు.
ఎంట్రీ నం. 12కి వ్యతిరేకంగా జాబితా చేయబడిన తరగతికి చెందిన ఆర్థిక రుణదాత, ఫారమ్ సిఎలో తరగతి (తరగతిని పేర్కొనండి) యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎంట్రీ నం.13కు వ్యతిరేకంగా జాబితా చేయబడిన ముగ్గురు దివాలా నిపుణుల నుండి అధీకృత ప్రతినిధి దాని ఎంపికను సూచించాలి.
క్లెయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు విధించబడతాయి.

బ్రైట్ స్టార్ రిసొల్యూషన్ ప్రొఫిషినల్స్ ఎల్‌ఎల్‌పి
ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్
పయనీర్ గ్యాస్ పవర్ లిమిటెడ్

తేది: 18.01.2024
ప్రదేశం : హైదరాబాద్
రిజిస్ట్రేషన్ నం.: IBBI/IPE-0158/IPA-3/2023-24/50072
ఎఎఫ్ఎ 21.12.2024 వరకు చెల్లుతుంది 21.12.2024

సంపాదకీయం

నాసిరకం చదువులు

మన దేశ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయో వెల్లడించే అసర్-2023 నివేదిక బుధవారం వెలువడింది. గ్రామీణ ప్రాంతాల్లోని 14-18 ఏళ్ల మధ్య వయసు ఉన్న విద్యార్థులపై ఈ సర్వే జరిగింది. ఈ వయసు యువతీ యువకుల్లో 13.2 శాతం మంది చదువుకు దూరంగా ఉన్నారట! విద్యాభ్యాసం చేస్తున్న వారిలో మూడింట ఒక వంతు (33.7 శాతం) మంది జీవన భృతి కోసం బయట ఏదో ఒక పని చేయాల్సి వస్తోందిట!

అందుతున్న చదువులోనూ నాణ్యతాప్రమాణాలు నాసిరకంగా ఉన్నాయని ఈ సర్వే గణాంకాలు చెబుతున్నాయి. మాతృభాషలోని రెండో తరగతి పాఠాన్ని 26.4 శాతం మంది హైస్కూలు, కాలేజీ విద్యార్థులు చదవలేకపోతున్నారట! అయితే, ఇందులో అబ్బాయిల కన్నా అమ్మాయిల పరిజ్ఞానం కాస్త మెరుగ్గా ఉంది. మూడంకెల సంఖ్యను ఒక అంకెతో భాగించమని అడిగితే- నూటికి 57 మంది సరైన జవాబు రాబట్టలేకపోయారట! 'ఐ లైక్ టు రీడ్', 'షి హాజ్ మెనీ బుక్స్' వంటి చిన్న చిన్న ఆంగ్ల వాక్యాలను 62.7 శాతం మంది చదవలేకపోయారట! చదివిన వారిలోనూ 26.5 శాతం మంది వాటి అర్థమేమిటో సరిగ్గా చెప్పలేకపోయారట! నిత్య జీవితంలో తారసపడే సమయం లెక్కింపు, కొలతలు, శాతాలు వంటి గణింపూ తెలియని పిల్లలూ సగానికి పైగానే ఉన్నారట! అదే సమయంలో స్మార్టుఫోన్ల వినియోగం, సోషల్ మీడియాలో చురుగ్గా ఉండడం హెచ్చుగానే కనిపిస్తోంది. 30 వేల ఇళ్లల్లో సర్వే జరిపితే, సుమారు 27 వేల ఇళ్లల్లో స్మార్టుఫోన్లు ఉన్నాయి. 92 శాతం యువ విద్యార్థులు వాటిని వినియోగిస్తున్నారు. ఈ సంఖ్యలో అబ్బాయిలదే అత్యధిక భాగం.

ప్రథమ్ అనే సంస్థ 2005 నుంచి గ్రామీణ భారతంలో విద్యావ్యవస్థ తీరుతెన్నులను, విద్యార్థుల నైపుణ్యాలను అధ్యయనం చేస్తోంది. సంవత్సరం తప్పించి సంవత్సరం కొన్ని ప్రాథమిక పరిశీలనాంశాలను గీటురాళ్లుగా పెట్టుకొని విద్యార్థులను కలిసి మాట్లాడుతోంది. గతేడాది అక్టోబరులో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో, 1664 గ్రామాల్లో 17 భాగస్వామ్య సంస్థలతో కలిసి సర్వే నిర్వహించింది. ఐదేళ్ల క్రితం 2017లో చేసినట్టే 14-18 మధ్య వయస్కులపై పరిశీలనలు జరిపింది. తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాకుళం, ఖమ్మం జిల్లాలను అధ్యయనానికి ఎంచుకొంది. అన్ని రాష్ట్రాల కన్నా కేరళ ప్రమాణాలు అనేక అంశాల్లో మెరుగ్గా నమోదయ్యాయి. విద్యారంగంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధ అధ్యయన ఫలితాల్లో ప్రతిబింబించింది.

కానీ, చాలా రాష్ట్రాల్లో గ్రామీణ విద్యాప్రకాశం మసకబారి కనిపిస్తోంది. పదేళ్ల పాటు విద్యాభ్యాసం కొనసాగాక కూడా విద్యార్థుల్లో కనీస పఠన, గణన, దైనందిన వ్యవహార సామర్థ్యాలు కనపడడం లేదు. జీవన నైపుణ్యాలు అలవడాల్సిన దశలో ఉన్న విద్యార్థులకు సాధారణ తెలివిడిని కూడా మన విద్యావ్యవస్థ ఎందుకు ఇవ్వలేకపోతోంది? నోటిలెక్కలు కూడా చేత కాని నిస్సహాయ స్థితిలోకి వారిని నెట్టేస్తున్నది ఎవరు? కొన్ని దశాబ్దాలుగా ప్రయివేటు విద్యకు పెద్ద పీట వేసి, సర్కారు విద్యకు చెదలు పట్టించిన పాలకుల నిర్లక్ష్యమూ, నిర్వ్యాపీతనమే ఇందుకు ప్రధాన కారణం. విద్యాసంస్థల్లో ఏళ్ల తరబడి ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయకపోవడం, నియమించినా కాంట్రాక్టు పోస్టులకే పరిమితం చేయడం, బోధనాపరమైన సదుపాయాలను సమకూర్చకపోవడం వంటివన్నీ విద్యా ప్రమాణాలు దిగజారిపోవటానికి దారి తీస్తున్నాయి. అన్ని వయసుల వారిలోనూ లెక్కించే, ప్రశ్నించే స్వభావాన్ని తార్కిక శక్తి పెంపొందిస్తుంది. మనిషి భాగస్వామ్యాన్ని, ఆలోచనలను శూన్యపరిచే 'ఏమీ చేయకపోయినా పర్లేదు' అన్న హీన సంస్కృతి ఇటీవల ప్రబలుతోంది. అన్నిటికీ స్మార్ట్‌ఫోన్ల వంటి సాంకేతిక ఉపకరణాల మీదనే ఆధారపడడం పెరుగుతోంది. కంప్యూటరు, స్మార్ట్‌ఫోన్ల వినియోగం గణనీయంగా పెరిగిందని; వాటిలోనే సినిమాలు చూడడం, గేమ్స్ ఆడడం అంతటా అలముకొందని ఈసారి ప్రథమ్ సర్వే ప్రత్యేకంగా పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్యను అందించే బాధ్యతను చిత్తశుద్ధితో అమలు చేయాలి. నవ, యువ తరాల్లో తార్కికశక్తిని కొడిగట్టేలా మోహరిస్తున్న మత, మార్కెట్ మాయాజాలాలకు అడ్డుకట్ట వేయాలి. 'తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపొందించబడుతుంది' అన్న ఉత్తమ మాటకు ఉక్కు సంకల్పంతో కూడిన ఆచరణను జోడించాలి. అలా జరిగేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం తల్లిదండ్రుల, మేధావుల, విద్యార్థి యువజన సంఘాల బాధ్యత.

మహనీయుల మాట



పెట్టుబడిదారీ వ్యవస్థ మానవ హృదయం లోని అతి సున్నితమైన ఉద్వేగాలన్నిటినీ నాశనం చేస్తుంది. తన పురోగతికి అడ్డంకిగా వున్న పాత సంప్రదాయాలనూ, భావాలనూ నిర్దాక్షిణ్యంగా ఊడ్చి పారేస్తుంది. ఒకనాడు పవిత్రంగా భావించిన విషయాలన్నిటినీ అది వక్రీకరిస్తుంది. స్వలాభానికి ఉపయోగించుకుంటుంది.

-డేనియల్ డి లియోన్,
అమెరికన్ సోషలిస్టు లేబర్ పార్టీ నాయకుడు.

సామ్రాజ్యవాదం - లెనినిజం ప్రాధాన్యత

సందర్భం

ప్రభాత్ పట్నాయక్

లెనిన్ సామ్రాజ్యవాదంపై రూపొందించిన సిద్ధాంత ప్రాధాన్యత ఏమిటి? అది విప్లవం గురించిన భావననే విప్లవీకరించింది. అదే దాని ప్రాధాన్యత. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో విప్లవాలు సంభవించే మునుపే వలస పాలనలో మగ్గిన దేశాలలో విప్లవాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్న విషయాన్ని అప్పటికే మార్క్స్, ఎంగెల్స్ గుర్తించారు. ఐతే అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో విప్లవాలు, వలస దేశాలలో విప్లవాలు వేటికవే సంభవిస్తాయని అప్పటివరకూ భావించారు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో సోషలిస్టు విప్లవాలు సంభవించే క్రమానికి, ఇంకా అభివృద్ధి చెందకుండా వెనకబడివున్న దేశాలలో విప్లవాలకు మధ్యగల సంబంధం విషయంలో ఇంకా స్పష్టత లేదు. సామ్రాజ్యవాదం గురించి రూపొందించిన సిద్ధాంతం ఆ రెండు తరగతుల విప్లవాలను జతపరిచింది. అంతేకాదు, మానవాళి సోషలిజం వైపు సాగించే ప్రస్థాన క్రమంలో వెనుకబడిన దేశాలలోని విప్లవాలను అంతర్భాగంగా చేసింది.

అంటే లెనినిజం విప్లవ క్రమాన్ని ఒకే ఒక సమగ్రమైన సంపూర్ణ క్రమంగా పరిగణించింది. ప్రపంచం మొత్తం మీద జరిగే ఒక విప్లవ క్రమంగా దానిని చూసింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచం మొత్తాన్ని తన పెత్తనంలో ఉంచుకున్న ఒక ఇనుప గొలుసుగా చూసి, ఆ గొలుసులో లింకు ఎక్కడ అత్యంత బలహీనంగా ఉంటుందో అక్కడ విప్లవ క్రమం మొదలౌతుందని, ఆ తర్వాత యావత్తు పెట్టుబడిదారీ వ్యవస్థనూ విప్లవం కూల్చివేస్తుందని భావించింది. అప్పటికే పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక దశకు చేరుకుందని, ఇక అక్కడి నుంచి అది కొనసాగాలంటే మానవాళిని మొత్తంగా వినాశకరమైన యుద్ధాల్లో ముంచెత్తుతుందని చెప్పింది. పెట్టుబడిదారీ వ్యవస్థ మొత్తం ప్రపంచాన్ని అంతటినీ తన ప్రభావంలోకి తెచ్చుకున్నదని, మరింత విస్తరించడానికి ఎక్కడా ఖాళీ ప్రదేశాన్ని మిగల్చలేదని, ఆ యా సంపన్న పెట్టుబడిదారీ దేశాలు మొత్తం ప్రపంచాన్ని తమ తమ ఆధిపత్య ప్రాంతాలుగా పంచుకున్నాయని చెప్పింది. అందుచేత మళ్ళీ ప్రపంచాన్ని పునర్విభజించాలంటే ఆ యా సామ్రాజ్యవాద దేశాలు తమలో తాము కలహించుకుని యుద్ధాలకు దిగినప్పుడే ఆ పునర్విభజన సాధ్యపడుతుందని చెప్పింది. లెనిన్ చెప్పినట్టుగానే మొదటి ప్రపంచ యుద్ధం ఆ విధంగానే జరిగింది.

సామ్రాజ్యవాదం గురించి లెనిన్ చేసిన సిద్ధాంత సూత్రీకరణలు మార్క్సిజాన్ని ఐదు విధాలుగా ప్రధానంగా విస్తరించాయి. మొదటిది: పెట్టుబడిదారీ వ్యవస్థకు ఆవలగా వెనుకబడివున్న దేశాలను (వాటికి అసలు చరిత్ర అంటూ ఏదీ లేనే లేదని హెగెల్ వాటిని పక్కన పెట్టేశాడు) ప్రపంచ విప్లవ పరిధిలోకి తీసుకువచ్చాయి. నిజానికి రష్యాలో బోల్షివిక్ విప్లవం జరిగిన అనంతరం తక్కిన యూరప్ ఖండంలో విప్లవాలు సంభవించే ఆశలు సన్నగిల్లిపోయి, వెనుకబడిన దేశాలు ప్రపంచ విప్లవ పరిణామ క్రమంలో కేంద్ర స్థానానికి వచ్చాయి. తన చివరి రచనలలో లెనిన్ రష్యా విప్లవం తర్వాత మళ్ళీ చైనాలో, ఇండియాలో విప్లవాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని రాశాడు. అంతేకాదు, రష్యా, ఇండియా, చైనా కలిపితే ప్రపంచంలోని మానవాళిలో సగం మంది ఆ మూడింట్లోనే ఉన్నారని, ఈ మూడు దేశాల్లో విప్లవాలు గనుక జయప్రదం అయితే ప్రపంచం మొత్తం మీద బలాబలాలు సోషలిజానికి అనుకూలంగా మారిపోతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు. లెనిన్ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సంస్థ ఏర్పడడానికి తోడ్పడ్డాడు. ఆ సంస్థ సమావేశాల్లో అంతకు మునుపు ప్రపంచం ఎన్నడూ చూడని రీతిలో ఇండియా, చైనా, మెక్సికో, ఇండో-చైనా దేశాల ప్రతినిధులు అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, జర్మనీ, అమెరికా వంటి దేశాల ప్రతినిధులతో చేయి చేయి కలిపి వ్యవహరించారు.



రెండవది: అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికవర్గ విప్లవం సాధించేందుకు తోడ్పడే సిద్ధాంతంగా ఉన్న మార్క్సిజాన్ని ప్రపంచ విప్లవ సిద్ధాంతంగా పెంపొందించాడు. ఐతే, మార్క్సిజానికి ఉన్న విస్తృత పరిధిని పూర్తిగా గ్రహించగలగాలంటే, సామ్రాజ్యవాదం ప్రపంచం మొత్తం మీద పెట్టుబడి ద్వారా తన ఆధిపత్యాన్ని సాగిస్తున్న తీరును ఆకళింపు చేసుకోవాలి. అందుకు యూరప్ ఖండం మినహా తక్కిన ప్రపంచంలోని సమాజాల చరిత్రను మార్క్సిస్టు సిద్ధాంత ప్రాతిపదికన విశ్లేషించవలసిన కర్తవ్యం ఇంకా మిగిలేవుంది. మూడవ ప్రపంచ దేశాల్లోకి మార్క్సిజం విస్తరించి పెంపొందుతున్న క్రమం అటువంటి విశ్లేషణలకు ప్రాతిపదికగా ఉంటుంది. కొన్ని పొరపాట్లు చేసినప్పటికీ, కొమింటర్న్ ఈ ప్రక్రియకు ఇచ్చిన ప్రేరణ ముఖ్యమైనది. లెనిన్ సిద్ధాంతం మార్క్సిజానికి ఆ విధంగా అంతకు ముందు లేని చేతనత్వాన్ని కల్పించింది. నిజానికి లెనిన్ కన్నా ముందే రోజా లక్సెంబర్గ్ ఒక ప్రశంసనీయమైన రీతిలో సామ్రాజ్యవాదం గురించి లోతైన విశ్లేషణ చేసింది. వెనుకబడిన దేశాల మార్కెట్లలోకి పెట్టుబడిదారీ విధానం చొరబడడం ఎందుకు అనివార్యంగా జరుగుతుందో ఆ విశ్లేషణలో ఆమె వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వెలుపల ఉన్న సమాజం కుప్పకూలిన వ్యవస్థగా మిగిలిపోలేదు. అది పెట్టుబడిదారీ సమాజంలో అంతర్భాగం అయింది. రోజా లక్సెంబర్గ్ చేసిన ఈ విశ్లేషణ ప్రధానంగా యూరోపియన్ శ్రామిక విప్లవానికి పరిమితం అయింది. సంపన్న పెట్టుబడిదారీ దేశాలు యావత్తు ప్రపంచాన్నీ శాశ్వతంగా రెండు భాగాలుగా (వెనుకబడిన, అభివృద్ధి చెందిన) విభజిస్తాయన్న విశ్లేషణ అందులో లేదు. లెనిన్ సామ్రాజ్యవాద సిద్ధాంతం మాత్రం ప్రపంచం ఆ విధంగా శాశ్వతంగా విభజించబడుతుందని చెప్పగలిగింది. అదే లెనినిజం గొప్పదనం.

మూడవది: "చారిత్రికంగా పెట్టుబడిదారీ విధానానికి కాలం చెల్లింది" అన్న భావనకు ఒక పూర్తి కొత్త వ్యాఖ్యానాన్ని లెనిన్ సిద్ధాంతం అందించింది. అంతవరకూ ఉండిన భావన మార్క్స్ తన "అర్థశాస్త్ర విమర్శకు చేర్పు" అన్న గ్రంథానికి రాసిన ముందుమాటలో ప్రస్తావించిన వ్యాఖ్యానం మీద ఆధారపడి ఏర్పరచుకున్నది. దాని ప్రకారం, ఒకానొక వ్యవస్థలోని ఉత్పత్తి సంబంధాలు చారిత్రికంగా కాలం చెల్లిపోయి, వాటి పరిధికి లోబడి ఉత్పత్తి శక్తుల అభివృద్ధి ఇంకెంతమాత్రమూ ముందుకు సాగని పరిస్థితి ఏర్పడుతుంది. అట్టి పరిస్థితి సమాజంలో సంక్షోభం రూపంలో వ్యక్తం ఔతుంది. అటువంటి సంక్షోభం (యూరప్‌లో) కనిపించకపోవడంతో బెర్న్‌స్టీన్ మార్క్సిజాన్నే సవరించాలని డిమాండ్ చేశాడు. పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోసే లక్ష్యం బదులు ఆ విధానాన్ని సంస్కరించాలని, అందుకోసం కార్మికవర్గం ఒక నిర్ణయాత్మక పాత్ర పోషించాలని అతను ప్రతిపాదించాడు. బెర్న్‌స్టీన్ ను వ్యతిరేకిస్తూ విప్లవ సాంప్రదాయానికి కట్టుబడిన వారు మాత్రం పెట్టుబడిదారీ వ్యవస్థను ముంచెత్తే సంక్షోభం అప్పటికి ఇంకా రాకపోయినా, అటువంటిది రావడం అనివార్యం అని రుజువు చేయడానికి పూనుకున్నారు.

లెనిన్ సిద్ధాంతం ఇక్కడే కొత్త పుంతలు తొక్కింది. పెట్టుబడిదారీ వ్యవస్థకు చారిత్రికంగా కాలం చెల్లడం, దానిని కూలదోయడానికి పరిస్థితి పరిపక్వం కావడం అనేది ఆర్థిక సంక్షోభం రూపంలో మాత్రమే వ్యక్తం అయ్యేది కాదని లెనిన్ స్పష్టం చేశాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ మానవాళిని వినాశకరమైన యుద్ధాలలోకి దించే దశకు చేరిందని, ఆ యుద్ధాల్లో ఒక దేశంలోని కార్మికవర్గం మరో దేశంలోని కార్మికవర్గంతో ముఖాముఖీ తలపడే స్థితికి నెట్టబడ్డారని చూపించాడు. అటువంటి పరిస్థితిలో సామ్రాజ్యవాదులు తమ తమ ప్రయోజ నాల కోసం సాగిస్తున్న యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలని, మరో దేశపు కార్మికుల మీదకు తమ తుపాకులను ఎక్కుపెట్టే బదులు, అవే తుపాకులను తమ తమ దేశాల్లోని పెట్టుబడిదారుల పైకి ఎక్కుపెట్టాలని పిలుపునిచ్చాడు.

నాలుగవది: ఇప్పుడు విప్లవాలు ఎక్కడ సాగినా, సోషలిజమే వాటన్నింటి లక్ష్యం. ఒకప్పుడు పెట్టుబడిదారీ వర్గం చారిత్రికంగా ప్రజాతంత్ర విప్లవాలకు వైతాళికులుగా పాత్ర పోషించారు. ఆ తర్వాత కాలంలో, పెట్టుబడిదారీ విధానం ఆలస్యంగా ప్రవేశించిన దేశాల్లో మాత్రం పెట్టుబడిదారీ వర్గం ఆ విధమైన పాత్రను పోషించడం లేదు. ఈ విషయాన్ని లెనిన్ "సోషల్ డెమోక్రసీలో రెండు ఎత్తుగడలు" అన్న గ్రంథంలో చర్చించాడు. ఇటువంటి సమాజాల్లో ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేసే కర్తవ్యం కార్మికవర్గం మీదే ఉంది. అందుకోసం కార్మికవర్గం రైతాంగంతో కూటమి కట్టాలి. ప్రజాతంత్ర విప్లవ కర్తవ్యాలను పూర్తి చేయాలి. అంతటితో ఆగిపోకుండా సోషలిజాన్ని నిర్మించే వైపుగా ముందుకు సాగిపోవాలి. ఒక వెనుకబడిన సమాజంలో తొలుత సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన విప్లవం, కార్మిక-కర్షక విశాల ఐక్యత ప్రాతిపదికన ఏర్పడిన సంఘటన నాయకత్వంలో, అక్కడితో ఆగిపోకుండా సోషలిజాన్ని సాధించే దిశగా ముందుకు సాగిపోవడం అనేది ఇప్పుడు సాధారణ సూత్రం అయిపోయింది. సోషలిజాన్ని నిర్మించడం అనేది కేవలం అభివృద్ధి చెందిన దేశాలలోని కార్మిక వర్గానికి మాత్రమే సంబంధించిన కర్తవ్యం కాదు. మొత్తం అన్ని సమాజాల్లోనూ దశలవారీగా సాధించవలసిన ఎజెండాగా అది ఇప్పుడు ఉంది.

ఆఖరిది: ఇక్కడ ఒక మౌలికమైన ప్రశ్న తలెత్తింది. యూరోపియన్ కార్మికవర్గ ఉద్యమంలో సంస్కరణవాదం ఎందుకు తలెత్తింది? రెండవ ఇంటర్నేషనల్ లోని అనేకమంది నాయకులు అవకాశవాద వైఖరిని గాని, 'సంకుచిత దేశభక్తి' వైఖరిని గాని మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఎందుకు అనుసరించారు? ఈ ప్రశ్నకు లెనిన్ సమాధానం అందించాడు. ఎంగెల్స్ అంతకు ముందే కార్మికోద్యమంలో ఒక "ఉన్నత తరగతి" తలెత్తుతున్న వైనాన్ని గురించి ప్రస్తావించి వున్నాడు. దానిని ఆధారం చేసుకుని లెనిన్ సామ్రాజ్యవాదులు తాము కొల్లగొట్టే సూపర్ లాభాలలోంచి ఒక చిన్న భాగాన్ని లంచంగా ఇచ్చి కార్మికోద్యమంలో కొందరిని ఏ విధంగా ప్రభావితం చేస్తారో, ఏ విధంగా కార్మికవర్గంలో "ఉన్నత తరగతి" ఏర్పడుతుందో వివరించాడు.

సామ్రాజ్యవాదంపై లెనిన్ రూపొందించిన సిద్ధాంతం ఒక మహత్తర సైద్ధాంతిక విజయం. "మార్క్సిజం అజేయం. ఎందుకంటే అది సత్యం" అని లెనిన్ ఒకసారి ప్రకటించాడు. లెనినిజాన్ని గురించి కూడా అదే విధంగా మనం చెప్పవచ్చు. నూతన పరిస్థితుల్లో ముందుకొచ్చిన అనేక కొత్త సవాళ్ళకు అది కళ్ళు చెదిరే రీతిలో సమాధానాలు చెప్పగలిగింది. లెనిన్ చేసిన వాదనలలోని వివరాలతో ఎక్కడైనా, ఎవరైనా విభేదించవచ్చు. కాని మొత్తంగా లెనినిజం చేసిన దిశానిర్దేశం మాత్రం పూర్తిగా సరైనది. 1914-1939 మధ్య కాలంలో ప్రపంచంలో జరిగిన పరిణామాలను ముందుగానే సరిగ్గా అంచనా వేయగలిగిన శక్తిని బట్టి లెనినిజం ఎంత సత్యమో చెప్పవచ్చు.

సామ్రాజ్యవాదం గురించి లెనిన్ చెప్పినప్పటి నుంచి ప్రపంచం చాలా ముందుకు పోయింది. చాలా మార్పులు వచ్చాయి. లెనిన్ కాలంలో పెట్టుబడి కేంద్రీకరణ గురించి చెప్పినదాని కన్నా ఇంకా చాలా ముందుకు పోయింది. ఆ యా దేశాల ప్రాతిపదికన పోగుబడిన ద్రవ్య పెట్టుబడి స్థానంలో అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి వచ్చింది. దాని పర్యవసానంగా సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యాలు "మౌనంగా" కొనసాగుతున్నాయి. ప్రపంచం మీద పెట్టుబడి ఆధిపత్యం ముక్కలు ముక్కలుగా చెదిరిపోవడాన్ని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆమోదించదు కనుకనే ఈ విధంగా జరుగుతోంది. తన కదలికలకు ఎటువంటి అవరోధాలూ లేకుండా ఉండాలంటే మొత్తం ప్రపంచం అంతా ఒకే ఒక శక్తి ఆధిపత్యంలో ఉండాలన్నది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఉద్దేశ్యం. అందుచేత ఆ యా సామ్రాజ్యవాద దేశాలమధ్య శతృత్వం పెరిగి అది యుద్ధాలకు దారి తీయడం అనేది ఇక జరిగేది కాదు.

ఐతే, దీనిని బట్టి ప్రపంచం అంతటా శాంతి వెల్లివిరుస్తుందని అనుకోరాదు. ఆర్థిక స్వాతంత్ర్యం కోసం, ఆర్థిక స్వయం పోషకత్వం కోసం (ఆహార స్వయం పోషకత్వంతో సహా) మూడవ ప్రపంచ దేశాల్లో సాగే 'జాతీయ' ప్రయత్నాలపై అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి నిరంతరాయంగా దాడులు చేస్తూనే వుంది. ఆ క్రమంలో అనేక స్థానిక ఘర్షణలు జరుగుతున్నాయి. సామ్రాజ్యవాదుల సమైక్య శక్తి ఆ యా దేశాలకు వ్యతిరేకంగా మోహరించబడుతోంది. అదే సమయంలో మూడవ ప్రపంచ దేశాల్లో శ్రామికవర్గ ప్రజల మీద సాగుతున్న దోపిడీ రాను రాను మరింత తీవ్రమౌతోంది. ఆ యా దేశాల్లోని కార్పొరేట్-ఫైనాన్స్ పెట్టుబడి కూటమి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో అంతకంతకూ మమేకం అయిపోతోంది. దీని ఫలితంగా మూడవ ప్రపంచ దేశాల్లో అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కనీసం పౌష్టికాహారం కూడా పొందలేని పరిస్థితుల్లోకి అత్యధికశాతం జనాభా నెట్టబడుతున్నారు. మరోపక్క సంపన్న దేశాలలోని పెట్టుబడి చౌకగా శ్రమశక్తి లభించే మూడవ ప్రపంచ దేశాలలోకి తరలిరావడానికి సానుకూలంగా ఉండడంతో ఆ యా సంపన్న దేశాలలోని కార్మికోద్యమాలు బలహీనపడుతున్నాయి. దాంతో ఆ సంపన్న దేశాలలో కూడా అసమానతలు పెరిగిపోతున్నాయి. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి చెలాయిస్తున్న ఆధిపత్యం ఈ విధంగా ప్రపంచ వ్యాప్తంగా శ్రామికవర్గపు స్థితిగతులను తీవ్రంగా దిగజారుస్తోంది.

ఈ పరిస్థితి అధికోత్పత్తి సంక్షోభానికి దారితీసింది (కొనుగోలుశక్తి తగ్గిపోయినందువలన ఉత్పత్తి అయిన సరుకులు చెల్లుబాటు కాకుండా పోయే పరిస్థితి). ప్రస్తుత నయా ఉదారవాద విధానాల చట్రం లోపలే ఈ సమస్యను పరిష్కరించడం అసాధ్యం. ఈ సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా ఫాసిస్టు, నయా ఫాసిస్టు శక్తుల విజృంభణకు అవకాశం ఇచ్చింది. ఆ యా దేశాల కార్పొరేట్ గుత్త పెట్టుబడిదారులు తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవడం కోసం ఈ ఫాసిస్టు శక్తులతో జత కడుతున్నాయి. ప్రజాతంత్ర హక్కుల కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, పౌర హక్కుల కోసం జరిగే పోరాటాల ప్రాధాన్యత పెరుగుతోంది. ఈ పోరాటాలు సోషలిజం కోసం జరిగే పోరాటంతో ముడిపడి వున్నాయి. ప్రపంచ విప్లవాన్ని సాధించడం కోసం లెనినిజం చూపిన మార్గం నేటికీ వర్తిస్తుంది. ఐతే కాలంతోబాటు విప్లవం యొక్క ప్రధాన కేంద్రీకరణ మారుతోంది.

(స్వేచ్ఛానుసరణ)

జాతీయీకరణ నుండి జాతి గర్వించే స్థాయికి ...

సందర్భం


జి. కిషోర్ కుమార్

జనవరి 19, దేశ ఆర్థిక వ్యవస్థలోనూ, మరీ ముఖ్యంగా భారతీయ జీవిత బీమా వ్యాపార రంగంలోను కీలకమైన రోజు. 245 ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలు...ప్రజల నుండి ప్రీమియం రూపంలో వసూలు చేసిన మొత్తాలను తమ స్వంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ పాలసీదారులను మోసం చేస్తున్న నేపథ్యంలో...అన్ని ప్రైవేటు ఇన్సూరెన్సు కంపెనీలను కలిపి భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేస్తూ ఆర్డినెన్సును జారీ చేసిన రోజు. భారత దేశ జీవిత బీమా వ్యాపారాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్న రోజు (1956 జనవరి 19) నుండి ఇప్పటి వరకు...ఏ లక్ష్యాలతో అయితే భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేసి "లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా"(ఎల్ఐసి)గా ఏర్పాటు చేసుకున్నామో ఆ లక్ష్యాలను సాధించటంలో ఎల్ఐసి కృతకృత్యమైంది.

1956 సెప్టెంబర్ 1న పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గత 68 సంవత్సరాలుగా జాతీయీకరణ లక్ష్య సాధన ద్వారా దేశీయ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలిచింది. 2023 మార్చి 31 నాటికి దేశ ఆర్థిక రంగాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం రూ. 43,97,204.59 కోట్ల నిధులను పెట్టుబడులుగా ఉంచింది.

1956లో కేవలం రూ.5 కోట్ల పెట్టుబడితో ప్రారంభమై అనంతరం 2011లో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ నియమాల ప్రకారం రూ.100 కోట్లు పెట్టుబడిగా మార్పు చేసుకుంది. 'ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే అనే లక్ష్యంతో ప్రారంభమైన ఎల్ఐసి దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా వ్యక్తిగత మరియు గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీదారులు వున్నారు. 95 శాతం సర్‌ప్లస్‌ను పాలసీదారులకు బోనస్‌గా ప్రకటిస్తూ మిగిలిన 5 శాతాన్ని గవర్నమెంట్‌కు డివిడెండ్‌గా ఇస్తూ, పరస్పర సహకార స్ఫూర్తితో 6 దశాబ్దాలకు పైగా ప్రజలకు భరోసాను ఇచ్చింది. ఎల్ఐసికి రూ.45,50,571.73 కోట్ల విలువ కలిగిన ఆస్తులు,

నేడు జీవిత బీమా జాతీయీకరణ దినోత్సవం

రూ.40,81,326.41 కోట్ల లైఫ్ ఫండ్ ఉంది. ఇది అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల జిడిపి కన్నా ఎక్కువ.

ఎల్ఐసి ప్రతి సంవత్సరం సుమారు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులను దేశ ఆర్థికాభివృద్ధికి అందిస్తున్నది. 31.03.2023 నాటికి ఎల్ఐసి యాజమాన్యం ఆధీనంలో (ఏయూఎమ్) ఉన్న మొత్తం విలువ రూ.43,97,205 కోట్లుగా నమోదు చేసి దేశ జాతీయ ఆదాయంలో సింహభాగంగా నిలిచింది. మొత్తం భారతదేశంలో ఉన్న మ్యూచువల్ ఫండ్ సంస్థల ఆస్తుల కన్నా ఎక్కువ విలువైన ఆస్తులను ఎల్ఐసికి వున్నాయి. ఎల్ఐసి ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రూ. 1,831.08 కోట్లను ప్రభుత్వానికి డివిడెండ్‌గా అందించింది.

భారత దేశ బీమా రంగంలో ప్రైవేటు, విదేశీ కంపెనీలను అనుమతించి 2 దశాబ్దాలు దాటిన నేపథ్యంలో కూడా 24 ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీ పడి 62.58 శాతం మొదటి ప్రీమియం ఆదాయాన్ని, 71.76 శాతం మేరకు పాలసీలను కైవసం చేసుకుని ప్రభుత్వ రంగ ఎల్ఐసి మార్కెట్ లీడర్‌గా నిలిచింది. 2023 ఆర్థిక సంవత్సరంలోనే ఎల్ఐసి మొత్తం ఆదాయం రూ.7,88,046.28 కోట్లు సముపార్జించింది. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 225.51 లక్షల మేరకు క్లెయిము లను పరిష్కరించి 2,09,938.63 కోట్ల మొత్తాన్ని చెల్లించింది. 98.6 శాతం డెత్ క్లెయిమ్‌లను పరిష్కరించి పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. 27.74 కోట్ల పాలసీలకు సేవలనందిస్తూ, ప్రపంచంలోనే ఎక్కువ మంది పట్టాదారులను కలిగి వున్న అతి పెద్ద సంస్థగా ఎల్ఐసి ఆవిర్భవించింది.

ప్రభుత్వ, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ప్రతికూల విధానాల ఫలితంగా జాతీయ బీమా పరిశ్రమ నేడు అనేక సవాళ్ళను ఎదుర్కొంటోంది. ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్ విధానాలలో భాగంగానే, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఎల్ఐసి ఐపిఓ ద్వారా స్టాక్ మార్కెట్‌లో ప్రభుత్వం తన వాటాలో 3.5 శాతం మేర విక్రయించి జాతీయీకరణ లక్ష్యాలకు తీవ్ర విఘాతం ఏర్పరిచింది. అయినప్పటికీ 5.64 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ఎస్‌బిఐని దాటి అత్యంత విలువైన ప్రభుత్వ రంగ ఆర్థిక వ్యవస్థగా ఎల్ఐసి ఆవిర్భవించింది.

అయితే, అంతటి కీలకమైన ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాలను ఉపసంహరించి, ప్రభుత్వ లోటు బడ్జెట్‌ను పూడ్చుకునేందుకు వినియోగించుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నాలు, లైసెన్సుల జారీ, మూలధన అవసరాల మార్పులు, ఏజెంట్స్ పోర్టబిలిటీ నిబంధనలు, బ్యాంక్ ఎష్యూరెన్స్, కార్పొరేట్ ఏజెన్సీ, ఆన్‌లైన్, పెట్టుబడుల నిబంధనలు మొదలైన అంశాలపై, మార్పులను తీసుకురావ డానికి ప్రభుత్వం, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రయత్నిస్తున్నాయి. వీటిని అమలు చేస్తే బీమా పరిశ్రమను జాతీయీకరణ ముందు పరిస్థితులకు తీసుకెళ్ళే ప్రమాదం ఉంది. గత ఆర్థిక సంవత్సరాన్ని పరిశీలించినట్లయితే అన్‌ఫెయిర్ బిజినెస్ ప్రాక్టీసెస్‌కు సంబంధించి నమోదైన మొత్తం ఫిర్యాదులలో 50.41 శాతం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించినవనేది గమనార్హం.

అనేక సందర్భాలలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని తన ప్రతిభను, సత్తాను నిరూపించిన ఎల్ఐసి ఆఫ్ ఇండియా జాతీయీకరణ నాటి నుంచి జాతి గర్వించే స్థాయికి చేరుకోవడం దేశానికే గర్వకారణం. అయితే ప్రస్తుత పోటీ తత్వాన్ని, ప్రైవేటు రంగానికి ఎక్కువ చేయూతను, ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రభుత్వ విధానాలను సైతం తోసిపుచ్చి తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని ఆశిద్దాం.

/వ్యాసకర్త ఎస్‌సిజడ్ఐఇఎఫ్ జాయింట్ సెక్రటరీ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఎల్ఐసి ఉద్యోగ సంఘం),సెల్: 9440905501 /

మట్టి పువ్వు

కవిత్వం

చీకటిని మోసీ మోసీ
ఇక చీకటి అంతు తేల్చేందుకు
నిదురపోయే జాతిని జాగృత పరిచేందుకు
నిదురలేని రాత్రిగా మెలకువతో తానే ఒక వేకువగా
ఒక మహా సంక్షోభంలోంచి
మహా బోధిగా ప్రభవించినవాడు.
కలలకు మహత్తరమైన శక్తినివ్వడానికి
రక్తాన్ని, కన్నీళ్ళని, అవమానాల్ని కలం లోకి వొంపి
అక్షరాన్ని ఆయుధంగా చెక్కిన రాజ్యాంగమతడు.
కోటి కన్నుల కలగా ఆలోచన ఆచరణకు
ఆరంభమన్నవాడు.
కలల సాకారతకు కర్తవ్యమై కదలాడే మట్టిపూల రాగం
వాడు.
కుల వ్యవస్థకు మించిన దుర్మార్గమైన సామ్రాజ్యవాదం
మరొకటి లేదని స్పష్టపరిచినవాడు.
ఆత్మగౌరవం నా జాతి కిరీటమని
గుడిసెలో దీపమై గొంతెత్తిన వాడు.
నిప్పు కణికల కొలిమి.
జ్ఞానఖడ్గమే అతని బలిమి.
జాతి కన్నీరు తుడవడానికి
అమ్మ చేతులుగా మారిన వాడు.
తన బతుకును చెప్పులుగా చేసి
ఆ చెప్పుల చేతులతో యావత్ ప్రపంచాన్ని మనిషిగా
మోసిన వాడు.
బుద్ధ దమ్మాన్ని నిజం చేసే
మనుషుల కోసం తాను నవయానమై మనలో సజీవమై
తొంగి చూస్తున్న వాడు.
ఆచరణ లేని ఆరాధనలెందుకని
నన్ను మీలో ఒకడిగా మననీయుడని
ప్రతి ఒక్కడు మనిషి అవ్వమని
నూతన భవితను నిర్మించినవాడు.
కుల సౌధాన్ని కూలగొట్టేందుకు
ఎత్తిన పలుగు అతడు.
మను ధర్మానికి చితిపెట్టిన
తొలి వెలుగు అతడు.
రాజకీయ నియంతల కుట్రదారుల కలలో సైతం
కలవరపెట్టిన కాలం వీరుడు
కరుడుగట్టిన కులహంకారుల వెన్నులో
వణుకు పుట్టించిన విప్లవ యోధుడు.
జ్ఞానఖడ్గం చేతబట్టి మా స్వేచ్ఛ పేరు భూమ్యాకాశాలని
ఎలుగెత్తి నినదించి నిలువెత్తు జాతి నినాదంగా
ఊరు మొగదల చూపెత్తి
నిలబడ్డ మట్టిపువ్వు అతడు.
నిశ్శబ్దంలోంచి మహావిస్ఫోటనంలా
చీకటి ఘనీభవించిన చోట
మహోదయంలా నీవు.
అడ్డుగోడలను కూలగొట్టిన
సాంఘిక సమానత్వమా!
స్త్రీల హక్కుల విప్లవ పిడికిలి.
కార్మిక హక్కుల వినూత్న కొడవలి.
హిందూ బ్రాహ్మణీయ శక్తుల గుండెల్లో అగ్గిరవ్వా!
దళిత బతుకుల్లో పరిమళించే మట్టి పువ్వా!!
స్త్రీల పెదవులపై నవ్వే స్వేచ్ఛా!
ఆత్మగౌరవాల చైతన్యమా!
ప్రజాస్వామిక విప్లవాల యుగ కర్తా!
వేగుచుక్కా! మహోదయాన్ని
నా కాలికి చెప్పుగా తొడిగినవాడా!
అజ్ఞానం నుండి జ్ఞానంలోకి
భయం నుండి సాహసంలోకి
బానిసత్వంలోంచి స్వేచ్ఛ లోకి
వేలు పట్టి నడిపించిన అమ్మ తల్లీ!
మూతిన ముంత, ముడ్డిన తాటాకుగా వేలాడిన
మనువుగాడి ధర్మాన్ని మంటల్లో తగలేసిన
మా చందమామ పువ్వా!
జ్ఞానం నీ అసలు పేరు.
పోరాటం నీ ఇంటి పేరు.
మనిషి తనం నీ ఊరు.
మానవత్వం నీ హోరు.
ఆకాశం నుదుటన సృజనగా
అంటరాని విప్లవం పేరు
డా.బి.ఆర్.అంబేద్కర్.

- శిఖా-ఆకాష్,
సెల్ : 9381522247

అస్సాం ప్రభుత్వం అత్యంత అవినీతిమయం : రాహుల్

శివసాగర్ : దేశంలోనే అస్సాం ప్రభుత్వం అత్యంత అవినీతిమయమైన ప్రభుత్వమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర గురువారం నాగాలాండ్ నుండి అస్సాంలో ప్రవేశించింది. ఈ సందర్భంగా శివసాగర్ జిల్లా హాలోవాటింగ్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ విద్వేషాలను వ్యాప్తి చేస్తున్నాయని, ప్రజా ధనాన్ని దోచుకుంటున్నాయని మండిపడ్డారు. బహుశా దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం అస్సాంలోనే ఉన్నదని ఆయన తెలిపారు. మణిపూర్‌లో గత సంవత్సరం మే 3 నుండి ప్రస్తుత యుద్ధం వంటి పరిస్థితులు నెలకొన్నాయని రాహుల్ చెప్పారు. జాతి ఘర్షణలతో రాష్ట్రం విడిపోయినా ప్రధాని పర్యటించలేదని విమర్శించారు. నాగా రాజకీయ సమస్య పరిష్కారం కోసం తొమ్మిదేళ్ల క్రితం ఒప్పందం కుదుర్చుకున్నారని, దాని పరిస్థితి ఏమిటని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం తాను నిర్వహించిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయ కథనాన్నే మార్చిందని తెలిపారు. 'బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ విద్వేషాలను వ్యాపింపజేస్తున్నాయి. వివిధ మతాలకు చెందిన వారి మధ్య చిచ్చు పెడుతున్నాయి. వారు చేసే ఒకే ఒక పని ప్రజాధనాన్ని కొల్లగొట్టడం. దేశాన్ని దోచుకోవడం' అని రాహుల్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

మహిళలతో మాట్లాడుతున్న రాహుల్‌గాంధీ

పల్లంరాజు ఛైర్మన్‌గా కాంగ్రెస్ ఎపి మేనిఫెస్టో కమిటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు ఛైర్మన్‌గా కాంగ్రెస్ ఎపి మేనిఫెస్టో కమిటీని నియమించింది. వచ్చే రాష్ట్ర అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో కమిటీని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నియమించింది. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. పల్లంరాజు (ఛైర్మన్), సభ్యులుగా బాపిరాజు, జెడి శీలం, తులసిరెడ్డి, కమలమ్మ, జంగా గౌతమ్, ఉషా నాయుడు, నజీరుద్దీన్, కొరివి వినయ్ కుమార్, గంగాధర్, రమాదేవి కారుమంచిని నియమించింది. అన్ని కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు.

16వ ఆర్థిక సంఘానికి 3 జాయింట్ సెక్రటరీ స్థాయి పోస్టులు

- కేంద్ర మంత్రివర్గం ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

16వ ఆర్థిక సంఘానికి సంబంధించి జాయింట్ సెక్రటరీ స్థాయిలో మూడు పోస్టులకు కేంద్ర మంత్రివర్గం గురువారం ఆమోదించింది. అందులో జాయింట్ సెక్రటరీ రెండు పోస్టులు, ఆర్థిక సలహాదారు ఒక పోస్టు ఉన్నాయి. 2023 డిసెంబరు 31 నాటి నోటిఫికేషన్‌తో రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఏర్పాటైన కమిషన్‌కు సహాయం చేయడానికి కొత్తగా సృష్టించబడిన ఈ పోస్టులు అవసరం అని ప్రభుత్వం తెలిపింది. డిసెంబరు 31న కమిషన్ ఛైర్మన్‌గా అరవింద్ పనగారియాను కేబినెట్ నియమించిన తరువాత ఈ నిర్ణయం తీసుకుంది.

పనగారియా గతంలో ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి)లో చీఫ్ ఎకనామిస్ట్‌గా ఉన్నారు. నీతి ఆయోగ్ మొదటి వైస్ ఛైర్మన్‌గా ఉన్నారు. కమిషన్ కార్యదర్శిగా రెవెన్యూశాఖ సంయుక్త కార్యదర్శి రిత్విక్ రంజనం పాండే నియమితులయ్యారు. 16వ ఆర్థిక సంఘం కేంద్ర, రాష్ట్రాల మధ్య పన్నుల భాగస్వామ్యానికి సంబంధించిన సిఫార్సులు, పంచాయతీలు, మున్సిపాలిటీల వనరులకు అనుబంధంగా రాష్ట్రాల ఏకీకృత నిధిని పెంచడానికి అవసరమైన చర్యలు, విపత్తు నిర్వహణ కార్యక్రమాల ఫైనాన్సింగ్, మరిన్నింటిని సమీక్షించే పనిలో ఉంది. ఏప్రిల్ 2026 నుంచి 2031 వరకు ఐదేళ్ల కాలానికి సంబంధించిన నివేదికను 2025 అక్టోబరు 31 నాటికి సమర్పించాలని కోరింది. ప్రస్తుతం రాజ్యసభలో బిజెపి సీనియర్ ఎంపిగా ఉన్న ఎన్‌కె సింగ్ అధ్యక్షతన ఉన్న 15వ ఆర్థిక సంఘం, 2021 నుంచి 2026 వరకు విభజించదగిన పన్ను పూల్‌లో 41 శాతం వాటాను రాష్ట్రాలకు ఇవ్వాలని సిఫార్సు చేసింది.

ఎస్‌ఎఫ్‌ఐ నేతపై హత్యాయత్నం

- 15 మంది దుండగులపై కేసు

కొచ్చి : కేరళ కొచ్చిలోని మహారాజాస్ కాలేజీలో ఎస్‌ఎఫ్‌ఐ యూనిట్ సెక్రటరీని నరికి చంపేందుకు ప్రయత్నించిన 15 మంది కెఎస్‌యు, అనుబంధ సంఘాల కార్యకర్తలపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. ఎంజి నాటకోత్సవాల్లో భాగంగా క్యాంపస్‌లో నాటక శిక్షణ కొనసాగుతోంది. ఆర్గనైజింగ్ కమిటీలో భాగంగా క్యాంపస్‌లో అబ్దుల్ నాసర్‌తోపాటు ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలు పాల్గొన్నారు. కెఎస్‌యు నాయకులు అమల్‌టోమీ, అనుబంధ సంఘం నాయకుడు బిలాల్ ఆధ్వర్యాన 15 మంది బుధవారం అర్ధరాత్రి కాలేజీ సెంటర్ సర్కిల్‌లో నాజర్ (21) తదితరులపై కత్తులతో, ఇనుపరాడ్లపై దాడికి పాల్పడ్డారు. ఎర్నాకులంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నాజర్‌కు అత్యవసర శస్త్రచికిత్స జరిగింది.

'ఇండిగో'కి జరిమానా

ముంబై: ఇటీవల ముంబై ఎయిర్‌పోర్టులో రన్‌వేపై ప్రయాణికులు భోజనం చేసిన ఘటనపై బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బిసిఎఎస్) సీరియస్ అయ్యింది. ఇండిగోకు రూ.1.2 కోట్లు, ఎయిర్‌పోర్టుకి రూ.30 లక్షలు జరిమానా విధించింది. ఈ వీడియోపై ఇండిగో, ముంబై విమానాశ్రయానికి బిసిఎఎస్ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇటీవల గోవా నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ఇండిగో ఫ్లైట్‌ని ప్రతికూల వాతావరణం కారణంగా ముంబైకి మళ్లించగా, ప్రయాణికులు కొన్ని గంటలపాటు నిరీక్షించాల్సి వచ్చింది. ఈ సందర్భంగా విమానం పక్కనే రన్‌వేపై కూర్చొని ప్రయాణికులు భోజనాలు చేయడానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో బిసిఎఎస్ చర్యలకు ఉపక్రమించింది.

22న సెలవు కోసం సిజెఐకి బిసిఐ ఛైర్మన్ లేఖపై ఐలు ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అయోధ్యలోని రామ మందిర ప్రతిష్ట సందర్భంగా జనవరి 22న సుప్రీంకోర్టుకు సెలవు ప్రకటించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)కి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) ఛైర్మన్ లేఖ రాయడంపై అఖిల భారత లాయర్స్ యూనియన్ (ఐలు) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం ఐలు అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బికాష్ రంజన్ భట్టాచార్య, పివి సురేంద్రనాథ్ ప్రకటన విడుదల చేశారు. 'రామ మందిరం, అయోధ్య లేదా మరేదైనా ఆలయాన్ని 'ప్రతిష్ట చేయడం' అనేది కేవలం మతపరమైన కార్యమే తప్ప ప్రభుత్వ విధి కాదు. అయితే ప్రస్తుతం కార్యనిర్వాహక పాలన అలా కనిపిస్తుంది. ఇది మతపరమైన పండగ కూడా కాదు. దేశంలో మతపరమైన పూలరైజేషన్ మరింత పదును పెట్టడానికి, తీవ్రతరం చేయడానికి, వేగవంతం చేయడానికి ఇది మతవాదుల చేతిలో ఒక సాధనంగా మారింది. బాబ్రీ మసీదును అక్రమంగా విధ్వంసం చేసి కూల్చివేయడంతో మతవాదులు కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. మతపరమైన, మతపరమైన పూలరైజేషన్ తీవ్రతరం చేయడానికి న్యాయ వ్యవస్థను మరొక సాధనంగా మార్చకూడదు. కార్యనిర్వాహక పాలన ముందు అది ఒక పార్టీకి లొంగిపోకూడదు. భారతదేశం లౌకిక దేశం. దానికి మతం లేదు. రాజకీయ హిందూ జాతీయ వాదాన్ని భారతీయ జాతీయ వాదంగా ప్రదర్శించడానికి, మతాన్ని రాజకీయం చేయడం, మత పోలరైజేషన్ తప్ప దీనికి మతపరమైన, సాంస్కృతిక, జాతీయ లేదా అంతర్జాతీయ ప్రాముఖ్యత లేదు' అని పేర్కొన్నారు. 'నిజమైన హిందూ విశ్వాసం ఉన్న మెజారిటీ ప్రజలు ఈ సంఘటనను దేశ రాజకీయ, నైతిక విలువలపై మరో గాయంగా భావిస్తారు. ఆలయ ప్రారంభోత్సవం, ప్రతిష్టాపనకు సంబంధించి సెలవులు మంజూరు చేయడం దేశ పౌరులకు పూర్తిగా తప్పుడు సంకేతాన్ని మాత్రమే ఇస్తుంది. ఇది సిజెఐ అధికారం పరిధికి మించినది' అని తెలిపారు.

'బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విధమైన మతపరమైన అజెండాలో పాల్గొనకూడదు. లౌకిక రాజ్యాంగ నైతికతను పరిరక్షించడం విధి. బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఈ అత్యంత అభ్యంతరకర చర్యకు వ్యతిరేకంగా మేము మా నిరసన వ్యక్తం చేస్తున్నాం. లేఖను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇది బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఏకపక్ష చర్య. ఇది దేశంలోని మెజారిటీ న్యాయవాదుల ఇష్టానికి వ్యతిరేకంగా ఉంది. అది వారి ఇష్టానికి విరుద్ధం' అని పేర్కొన్నారు.

యెమెన్‌పై బాంబు దాడికి

అమెరికా సమర్థనలు దయనీయం: లావ్రోవ్

మాస్కో: యెమెన్‌పై బాంబుదాడులకు దిగిన అమెరికా, దాని మిత్రదేశాలు అంతర్జాతీయ చట్టంలోని అన్ని నిబంధనలను ఉల్లంఘించాయని రష్యా విమర్శించింది. రష్యన్ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ గురువారం నాడిక్కడ మాట్లాడుతూ, యెమెన్‌పై బాంబు దాడిని సమర్థించుకునేందుకు అమెరికా చేస్తున్న ప్రకటనలు చాలా దయనీయంగా ఉన్నాయని అన్నారు. యెమెన్‌పై దాడి చేసే అధికారం అమెరికా, బ్రిటన్‌లకు ఎవరిచ్చారు అని ఆయన ప్రశ్నించారు. 2011లో లిబియాపై కూడా నాటో ఇలాగే ఏకపక్షంగా దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడు కల్నల్ గడాఫీని చంపేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అమెరికా చెప్పే నిబంధనల ఆధారిత ప్రపంచ వ్యవస్థ అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. యెమెన్‌పై దాడి చేయడం ద్వారా అమెరికా, దాని మిత్ర దేశాలు అంతర్జాతీయ చట్టాలను, నియమ నిబంధనలను బాహాటంగా ఉల్లంఘించాయన్నది స్పష్టం. దీనిని కప్పిపుచ్చుకోడానికి యెమెన్ హౌతీ తిరుగుబాటు దారులు వాణిజ్య నౌకలపై దాడులను కుంటి సాకుగా చూపుతున్నాయని, భద్రతా మండలిలో తీర్మానం కూడా ఇందులో భాగమేనని లావ్రోవ్ అన్నారు. అమెరికా, బ్రిటన్‌లకు హౌతీల కన్నా యెమెన్‌ను నాశనం చేయాలన్న దానిపైనే ఎక్కువ ఉబలాటమని ఆయన అన్నారు. యెమెన్‌పై దాడిని తాము ఖండిస్తున్నామని రష్యా విదేశాంగ మంత్రి చెప్పారు. ఇదిలా వుండగా అమెరికన్ సెంట్రల్ కమాండ్ బుధవారం యెమెన్‌పై పెద్దయెత్తున వైమానిక దాడులు జరిపింది. పశ్చిమాసియా, ఉక్రెయిన్ పరిణామాలపై ఐరాస భద్రతా మండలిలో ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగే చర్చలో లావ్రోవ్ స్వయంగా పాల్గొననున్నారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

బ్రాంచి: అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ప్లాట్ నెం.50, ఫస్ట్ ఫ్లోర్, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073. తెలంగాణ రాష్ట్రం

ఫోన్ : 040-23755686, 23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి తేది: **06.07.2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు / తనఖాదారులు / కో-ఆబ్లిగెంట్స్ / హామీదారులైన: 1) శ్రీ గుర్రం వెంకట శివరామకృష్ణారెడ్డి, తండ్రి: జానకి రామిరెడ్డి, 2) శ్రీమతి చల్లా రాధా మాధవి, భర్త: శ్రీ గుర్రం వెంకట శివరామకృష్ణారెడ్డి,** ఇరువురి చిరునామా: డోర్ నెం.4-5-32/22, ఫ్లాట్ నెం.301, విఘ్నేశ్వర బృందావనం, 1వ లైను, విద్యానగర్, గుంటూరు-522007 వారిని నోటీసులో తెలిపిన **బకాయిమొత్తం రూ.3,07,49,107.54** పై॥ **(అక్షరాల మూడు కోట్ల ఏడు లక్షల నలభై తొమ్మిది వేల నూట ఏడు రూపాయలు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే)** క్రింద విధంగా ఉంది.

ఖాతా నెం. & స్వభావం	చెల్లించవలసిన బకాయి (రూ.)	వడ్డీరేటు	తేది వరకు వడ్డీ గణించబడింది	తేది నుండి కలపవలసిన వడ్డీ
OD A/C NO. 2557000100230801	రూ.2,29,02,621.54	16.07%	30.06.2023	01.07.2023
TL A/C NO. 2557001600320301	రూ.78,46,486.00	11.30%	30.06.2023	01.07.2023
మొత్తం బకాయి	రూ.3,07,49,107.54			

సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ యొక్క రూల్-8 & 9తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింది సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని **18-01-2024**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు, తనఖాదారులకు, కో-ఆబ్లిగెంట్స్‌కు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను, తనఖాదారులను మరియు కో-ఆబ్లిగెంట్స్‌ను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియూ, ఒకవేళ జరిపినట్లయితే **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,34,89,015.54/- (అక్షరాల మూడు కోట్ల ముప్పైనాలుగు లక్షల ఎనభైతొమ్మిది వేల పదిహేను రూపాయలు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే) క్రింద విధంగా ఉంది.**

ఖాతా నెం. & స్వభావం	చెల్లించవలసిన బకాయి	తేది నుండి కలపవలసిన వడ్డీ
OD A/C NO. 2557000100230801	2,53,17,162.54	01.01.2024
TL A/C NO. 2557001600320301	81,71,853.00	01.01.2024
మొత్తం బకాయి	3,34,89,015.54	

ప్లస్ వ్యయాలు, బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది. (సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము).

స్థిరాస్తుల వివరములు

ఐటమ్ నెం.1: గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురు, గుంటూరువారితోట, 8వ లైను, ''పద్మశ్రీ లాడ్జి'', బ్లాక్ నెం.1, వార్డు నెం.8 (పాతది), అసెస్‌మెంట్ నెం.18143, టి.యస్.నెం.4, డోర్ నెం.13-8-144 నందు **శ్రీ గుర్రం వెంకట శివరామకృష్ణారెడ్డికి చెందిన** 263.50 చ॥గ॥ విస్తీర్ణము గల కమర్షియల్ ఆస్తి మరియు అందులో నిర్మించిన భవనమునకు సంబంధించిన యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** మునిసిపల్ (గుంటూరువారి తోట, 3వ లైను) రోడ్డు-44 అ॥; **దక్షిణం:** సాయిబాబా చేత ఇతరులకు అమ్మిన ఆస్తి-37 అ॥; **తూర్పు:** మునిసిపల్ (విజయవాడ) రోడ్డు-60 అ॥ మరియు **పడమర:** నాగిరెడ్డి యొక్క ఆస్తి మొ॥-57 అ॥. **లొకేషన్: అక్షాంశము: 16.29679' N & రేఖాంశము: 80.45564'E.**

ఐటమ్ నెం.2: గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురు, గుంటూరువారితోట, 8వ లైను, ''అరుణశ్రీ లాడ్జి''బ్లాక్ నెం.1, వార్డు నెం.8 (పాతది), అసెస్‌మెంట్ నెం.18142, టి.యస్.నెం.4, డోర్ నెం.13-8-149 నందు **శ్రీ గుర్రం వెంకట శివరామకృష్ణారెడ్డికి చెందిన** 140.00 చ॥గ॥ విస్తీర్ణము గల కమర్షియల్ ఆస్తి మరియు అందులో నిర్మించిన భవనమునకు సంబంధించిన యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** చామకూరి అంజిరెడ్డి మరియు మొ॥వారి చేత వేలూరి వెలుగొండారెడ్డికి అమ్మిన ఆస్తి మొ॥-49.6 అ॥; **దక్షిణం:** గుంటూరువారితోట, 8వ లైను రోడ్డు-48 అ॥; **తూర్పు:** గుంటూరు టు విజయవాడ రోడ్డు-23 అ॥ మరియు **పడమర:** తేలప్రోలు వెంకట సుబ్బయ్య యొక్క సరిహద్దు గోడ-29 అ॥. **లొకేషన్: అక్షాంశము: 16.2969126' N & రేఖాంశము: 80.4559141'E.**

ఐటమ్ నెం.3: గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురు, గుంటూరువారితోట, 8వ లైను, ''శివ హాస్పిటల్స్''బ్లాక్ నెం.1, వార్డు నెం.8 (పాతది), అసెస్‌మెంట్ నెం.18134, టి.యస్.నెం.4, డోర్ నెం.13-8-170 నందు **శ్రీ గుర్రం వెంకట శివరామకృష్ణారెడ్డికి చెందిన** 207.42 చ॥గ॥ విస్తీర్ణము గల కమర్షియల్ ఆస్తి మరియు అందులో నిర్మించిన భవనమునకు సంబంధించిన యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** శేషమ్మ యొక్క ఆస్తి-40 అ॥; **దక్షిణం:** నారాయణరెడ్డి యొక్క ఆస్తి మొ॥ -29 అ॥; **తూర్పు:** దుర్గంపాటి నాగమ్మ చేత ఇప్పల లక్ష్మారెడ్డికి అమ్మిన ఆస్తి-60 అ॥, **పడమర:** డా.కిరణ్ యొక్క ఆస్తి-40 అ॥ మరియు **తిరిగి పడమర:** శేషమ్మ యొక్క ఆస్తి-31.6 అ॥; **తిరిగి ఉత్తరం:** ఓల్డ్ క్లబ్ రోడ్డు-27.6 అ॥. **లొకేషన్: అక్షాంశము: 16.297736' N & రేఖాంశము: 80.456179'E.**

తేది : 18-01-2024
ప్రదేశము: 8వ లైను, గుంటూరువారితోట, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గుంటూరు.

సం/- ఛీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Home Finance

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051.

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059

శాఖ చిరునామా : 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు నం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.

కింది రుణగ్రహీతలు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం	రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/ హామీదారులు యొక్క పేరు మరియు (లోన్ ఎకౌంట్ నం.) మరియు చిరునామా	అమలు చేయబడిన అసెట్/సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	బొట్ల పద్మావతి (రుణగ్రహీత), బొట్ల హారిక (సహ రుణగ్రహీత), ఫ్లాట్ నం.506, శివమ్స్ కెఆర్‌కె రెసిడెన్సీ ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద తాడిగడప విజయవాడ ఆంధ్రప్రదేశ్-521136. **LHVJW00001465056**	77 ఆర్‌ఎస్.నం.63/1, ఆర్‌ఎస్.నం.63/2, డో.నం.6-122, అశోక్ నగర్, రాయనపాడు విజయవాడ 63/1 విజయవాడ ఆంధ్రప్రదేశ్-521137. హద్దులు : ఉత్తరం : పంచాయతీ రోడ్డు, దక్షిణం : ఎమ్.వెంకటేశ్వర ఆస్తి, తూర్పు : 30 అ.లు. వెడల్పు పాసేజ్, పడమర : సుబ్బారావు ఆస్తి.	16-01-2024 Rs. 25,47,468/-	03/01/ 2024

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 19 జనవరి, 2024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

JM FINANCIAL

కార్పొరేట్ గుర్తింపు నంబరు: యు67190ఎంహెచ్2007పిఎల్‌సి74287
రిజిస్టర్డు ఆఫీసు: 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠే మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025.

సంప్రదించాల్సిన వ్యక్తి: 1. దుర్గా విజయ ప్రసాద్ వానచర్ల-9493330003. 2. రోహన్ సావంత్-9584966653. 3. సింధుజా పిళ్లై-022-6224 1676. వెబ్‌సైట్- www.jmfinancialarc.com

ఇ-వేలం అమ్మకం ప్రకటన- ప్రత్యామ్నాయ అమ్మకం

ఆర్థిక సంఘాన్ని సంప్రదించడం రాజ్యాంగ బద్ధతను ఉల్లంఘించడమే అవుతుంది. ఒకవేళ ఆ విషయంలో ప్రభుత్వం విజయం సాధించి ఉంటే ఆర్థిక సంఘంపై నిందలు మోపి, రాష్ట్రాల వాటాను తగ్గించేది. త్రైపాక్షిక చర్చల్లో ప్రధాని, వైవి రెడ్డి, తాను పాల్గొన్నానని సుబ్రమణ్యం చెప్పారు. అందులో ఆర్థిక మంత్రి కానీ, ఆ శాఖ అధికారులు కానీ భాగస్వాములు కాలేదని తెలిపారు. రెండు గంటల పాటు సంప్రదింపులు జరిగాయని, కానీ ప్రధాని సూచనకు ఆర్థిక సంఘం ఛైర్మన్ అంగీకరించలేదని తెలిపారు. 'ప్రధాన్... ఆయనకు వేరే మార్గం లేదని మీ బాస్ (ప్రధాని)కి చెప్పండి' అని రెడ్డి తనతో అన్నారని చెప్పారు. తెరచాటు చర్యలు విఫలమైనప్పటికీ పన్నుల్లో రాష్ట్రాల వాటాను తగ్గించేందుకు ప్రయత్నించిన విషయాన్ని పార్లమెంటుకు తెలియజేయకుండా ప్రధాని దాచిపెట్టారు.

మణిపూర్ సచివాలయం వద్ద మహిళలపై బాష్పవాయువు ప్రయోగిస్తున్న పోలీసులు

మణిపూర్‌లో మహిళలపై గురి

- ముఖ్యమంత్రి కలవటానికి వస్తే భాష్పవాయు గోళాల ప్రయోగం

ఇంఫాల్ : మణిపూర్‌లో అగ్గి చల్లారటంలేదు. గురువారం ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్‌ను కలిసేందుకు మహిళలు తరలివచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరటానికి మణిపూర్ సచివాలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. వారు ఇచ్చే విన్నపాలు స్వీకరించటానికి ఎవరూ రాలేదు. దీంతో ఆ మహిళలు ప్రతిఘటించారు. రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. అధికారులకు ఎక్కడ లేని కోపం వచ్చి.. వెంటనే పోలీసు సిబ్బందిని పురమాయించారు. మహిళలని చూడకుండా ఖాకీలు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఇదెక్కడి రాజ్యమంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు.

అయోధ్యపై స్మారక స్టాంపులు విడుదల చేసిన ప్రధాని

న్యూఢిల్లీ : అయోధ్యలోని రామాలయంపై ప్రధాని నరేంద్ర మోడీ గురువారం స్మారక స్టాంపులు విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా దేశాలు జారీ చేసిన స్టాంపుల పుస్తకాన్ని రాముడికి అంకితం చేశారు. స్టాంపుల డిజైన్లలో రామాలయం, 'మంగళ్ భవన్ అమంగళ్ హరి' అని రాసిన వాక్యాలు, సూర్యుడు, సరయూ నది, ఆలయంలో, చుట్టుపక్కల గల శిల్పాలు వున్నాయి. గురువారం విడుదల చేసిన ఆరు స్టాంపుల్లో అయోధ్యలోని రామాలయం, వినాయకుడు, హనుమంతుడు, జటాయువు, కేవట్‌రాజ్, మా శబరిలు వున్నాయి. ఇవన్నీ రాముడితో ముడిపడినవే. వీటిల్లోని ఐదు భౌతికాంశాలు పంచభూతాలైన ఆకాశం, గాలి, నీరు, నిప్పు, భూమిలకు ప్రతీకగా వున్నాయి. వివిధ సమాజాల్లో శ్రీరాముడి పట్ల ఆకర్షణను ప్రదర్శించే ప్రయత్నంగా ఈ స్టాంపులపై పుస్తకాన్ని తీసుకువచ్చారు. 48పేజీల ఈ పుస్తకంలో అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కంబోడియా, నేపాల్, శ్రీలంక, థాయిలాండ్‌లతో సహా 20 దేశాలు, కొన్ని ఐక్యరాజ్య సమితి సంస్థలు జారీ చేసిన స్టాంపులు వున్నాయి.

PUBLIC NOTICE

I, **Thirupathayya Sandhipudi,** S/o. Lakshmaiah, aged 37 years, Solemnly on oath and affirmation declare as under:
List of Missing Documents i.e
(i) Original Sale Deed No.12311/2022, S.R.O Uppal & (ii) Link Document of Original Sale Deed 7081/2009, S.R.O Uppal.
(ii) Original Sale Deed No.18694/2022, S.R.O Yadagirigutta "Link Document of Original Sale Deed 8731/2015, S.R.O Yadagirigutta.
(iii) Original Sale Deed No.5915/2022, S.R.O Bhogapuram, Link Document of Original Sale Deed 3445/2008, S.R.O Bhogapuram.
The above said original and link document has been lost by me while travelling from Karempudipadu to Vatticherukuru by Bike. While get down from Bike I noticed my Document cover was missing which having the above original documents on **17-01-2024** and in spite of my best efforts in tracing of above documents but all my efforts went in vain. I verify and declare that the above stated facts are true and correct. if anyone found the above documents please contact to this number **Ph. 8883945999.**
Deponent
S.Thirupathayya

సంక్షోభాన్ని పరిష్కరించండి

- వినియోగదారులను వెళ్లిపోనివ్వొద్దు
- 4జి, 5జి సేవలందేలా చూడండి
- కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రికి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ లేఖ

న్యూఢిల్లీ : భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి అశ్విని వైష్ణవ్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం మంత్రికి ఒక లేఖ రాశారు. 4జి అమలుకు అవసరమైన పరికరాలను టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) అందజేయడంలో తీవ్ర జాప్యం, దానికి తోడు పెద్ద సంఖ్యలో వినియోగదారులు బిఎస్ఎన్ఎల్‌ను వీడి వెళ్లిపోతుండడంపై దృష్టి సారించాల్సిందిగా యూనియన్ ఆ లేఖలో కోరింది. ట్రాయ్ అందజేసిన డేటా ప్రకారం, ప్రతీ నెలా లక్షలాదిమంది వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ సేవలను వీడుతున్నారు. గతేడాది ఆగస్టులో 22,20,654మంది వినియోగదారులు వెళ్లిపోగా, సెప్టెంబరు నాటికి ఈ సంఖ్య 23,26,751కి పెరిగింది. 2022లో మొత్తంగా 77లక్షలమంది వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ సేవలను వీడారు. దీనికి విరుద్ధంగా రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వంటి ప్రైవేటు సంస్థలు ఇదే సమయంలో గణనీయమైన ప్రయోజనాలను పొందడం గమనార్హం.

అధిక స్పీడ్ గల డేటా సర్వీసులను అందజేయడంలో బిఎస్ఎన్ఎల్ విఫలమవడమే ఇందుకు కారణంగా వుంది. ఇప్పటికే బరిలో వున్న ప్రైవేటు సంస్థలు 5జి సేవలను దేశవ్యాప్తంగా అందజేస్తుండగా, బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను ఇవ్వలేక వెనుకబడడాన్ని యూనియన్ ఆ లేఖలో ప్రధానంగా ప్రస్తావించింది. టిసిఎస్ అవసరమైన పరికరాలను అందజేయడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోందని పేర్కొంది. గతేడాది మేలో మంత్రి అశ్విని వైష్ణవ్ ఒక ప్రకటన జారీ చేస్తూ, మరో రెండు వారాల్లో 4జి సేవలు అందుబాటులోకి వస్తాయని, డిసెంబరు కల్లా 5జి సేవలు అమలవుతాయని హామీ ఇచ్చారు. ఈ అంచనాలకు పూర్తి భిన్నమైన స్థాయిలో వాస్తవం వుంటోందని యూనియన్ తన లేఖలో పేర్కొంది. ఇప్పటివరకు క్షేత్ర స్థాయిలో ట్రయల్స్‌నే టిసిఎస్ పూర్తి చేయలేదని విమర్శించింది. తాజాగా ఈ ఏడాది అక్టోబరు డెడ్‌లైన్‌గా విధించారని ప్రస్తుతమున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే ఈ గడువు చాలా సుదీర్ఘమైనదని ఆ లేఖ పేర్కొంది. కేంద్ర మంత్రి తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకుని, 4జి, 5జి సేవలను త్వరితగతిన ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ కోరింది. కంపెనీని పునరుద్ధరించాలంటే వినియోగదారులు వెళ్లిపోవడాన్ని తక్షణమే ఆపాల్సిన అవసరం వుందని పేర్కొంది. ప్రస్తుతం బిఎస్ఎన్ఎల్ ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా యూనియన్, కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసింది.

ఇరాన్‌పై పాకిస్తాన్ ప్రతీకార దాడులు

- 9మంది మృతి
- సంయమనం పాటించాలంటూ రష్యా, టర్కీ పిలుపు
- మధ్యవర్తిత్వానికి సిద్ధమన్న చైనా

టెహరాన్ : ఇరాన్‌పై గురువారం పాకిస్తాన్ ప్రతీకార దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో తొమ్మిది మంది మరణించారు. బెలూచిస్తాన్‌పై ఇరాన్ క్షిపణులు, డ్రోన్‌లతో దాడికి దిగినందుకు ప్రతీకార చర్యగా పాకిస్తాన్ ఈ దాడులకు దిగింది. ఇరాన్‌లోని సియాస్తాన్-బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో తీవ్రవాద స్థావరాలపై మిలటరీ దాడులు నిర్వహించినట్లు తెలిపింది. అత్యంత సమన్వయంతో ఈ దాడులు జరిగాయని, ఎక్కడైతే లక్ష్యముందో కచ్చితంగా దానిపైనే దాడి చేసినట్లు పాక్ విదేశాంగ శాఖ ప్రకటించింది. ఆ ప్రాంతంలో నిఘా, తీవ్రవాద కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిపింది. ఇరాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా తీవ్ర పర్యవసానాలు తప్పవని పాక్ హెచ్చరించింది. మరణించిన వారు ఇరాన్ పౌరులు కాదని సియాస్తాన్-బెలూచిస్తాన్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ తెలిపారు. పాక్ రాయబారిని ఇరాన్ పిలిపించినట్లు వార్తలు తెలిపాయి. ప్రస్తుతం దావోస్‌లో వున్న పాకిస్తాన్ తాత్కాలిక ప్రధాని అన్వరల్ హక్ తన పర్యటన కుదించుకుని స్వదేశానికి తిరిగి వచ్చారు. సున్నితమైన సరిహద్దు ప్రాంతంలో ఇలా ఇరాన్, పాకిస్తాన్ దాడులకు దిగడంతో ఉద్రిక్తతలు పెరిగాయి.

ఇప్పటికే గాజాపై ఇజ్రాయిల్ దాడులు, ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై హూతీ రెబెల్స్ దాడులతో పరిస్థితి అత్యంత సున్నితంగా వుంది. ఈ దాడులకు ముందుగా ఇరాన్‌లోని తమ రాయబారిని పాకిస్తాన్ వెనక్కి పిలిపించింది. జరగాల్సి వున్న అన్ని ఉన్నతస్థాయి ద్వైపాక్షిక పర్యటనలను రద్దు చేసింది. ఇరాన్ దాడులకు దిగిన గంటల వ్యవధిలోనే ఈ చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంతగా సంయమనం పాటించాల్సిందిగా రష్యా ఇరు దేశాలను కోరింది. దౌత్య మార్గాల ద్వారా తమ మధ్య విభేదాలను పరిష్కరించుకోవాలని సూచించింది. లేదా ఈ ప్రాంతంలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొనే ప్రమాదముందని హెచ్చరించింది. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒక ప్రకటన జారీ చేశారు. టర్కీ కూడా ఇదే రీతిలో పిలుపునిచ్చింది. ఇదిలావుండగా, అవసరమైతే ఇరు దేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి సుముఖంగా వున్నట్లు చైనా తెలిపింది. ముందుగా ఇరు పక్షాలు ప్రశాంతతను, సంయమనాన్ని పాటించాలని కోరింది.

ఆపదలో వున్న మరో వాణిజ్య నౌకని కాపాడిన ఐఎన్ఎస్ విశాఖ

న్యూఢిల్లీ : ఎర్ర సముద్రంలో, అడెన్ జలసంధిలో హూతి రెబెల్స్ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో తాజాగా మార్షల్ ఐల్యాండ్ పతాకంతో వున్న వాణిజ్య నౌక ఎం.వి.జెన్‌కో పికార్డిని భారత నావికాదళం కాపాడింది. బుధవారం రాత్రి 11.11గంటలకు పికార్డి నౌకపై డ్రోన్ దాడి జరగడంతో కాపాడాలంటూ పంపిన సందేశానికి స్పందించిన భారత నావికాదళానికి చెందిన ఐఎన్ఎస్ విశాఖపట్నం నౌక రంగంలోకి దిగింది. అడెన్ జలసంధిలో గస్తీ చర్యలు చేపట్టింది. బుధవారం అర్ధరాత్రి దాటిన అరగంటకే ఆ నౌకలోని సభ్యులతో మాట్లాడిందని, వారికి అవసరమైన సాయం అందించిందని భారత నావికాదళం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా మరణాలు సంభవించినట్లు వార్తలందలేదని, నౌక కూడా తన ప్రయాణాన్ని సాగిస్తోందని తెలిపింది.

జనవరి 11న ఈజిప్ట్‌లోని సఫగా ఓడరేవు నుండి బయలుదేరిన పికార్డి నౌక 24న తమిళనాడులోని తూత్తుకుడికి రావాల్సి వుంది. సముద్ర జలాల్లో సముద్ర చౌర్యాన్ని నిరోధించేందుకు, భద్రతా విధుల్లో పాల్గొనేందుకు అరేబియా సముద్ర జలాల్లో 12 యుద్ధ నౌకలను భారత నావికాదళం మోహరించింది. యుద్ధనౌకలోని పేలుడు పదార్థాల నిర్వీర్య నిపుణులు గురువారం తెల్లవారు జామున బాధిత నౌకలో దెబ్బతిన్న ప్రాంతంలో సోదాలు చేపట్టారని నేవీ తెలిపింది. కూలంకషంగా తనిఖీలు జరిగిన అనంతరం ఆ నౌక ముందుకు సాగడానికి అనుమతినిచ్చారని పేర్కొంది.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
లయోలా నగర్ బ్రాంచ్, లయోలా పబ్లిక్ స్కూల్ క్యాంపస్, లయోలా నగర్, నల్లపాడు, గుంటూరు - 522005.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువనీయబడిన వ్యక్తులు మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకొన్న రుణముల గడువు కాలం దాటి నోటీసులు పంపినను తమ బాకీని రద్దు చేయలేదు. పంపిన నోటీసులు వాపసు చేయబడినవి. ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ క్రింది ఖాతాదారుల బంగారు నగలను **ది.23-01-2024, మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటలకు** మా బ్యాంకు ఆవరణ యందు బహిరంగముగా వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిని జమకట్టుకొనబడును. **వేలము యొక్క నియమ నిబంధనలు :** 1) వేలములో పాల్గొనదలచిన వారు **మధ్యాహ్నం 2.00 గంటలలోపు రూ.10,000/-** ధరావత్తు చెల్లించి పేరు నమోదు చేయించుకొనవలెను. 2) వేలం అనంతరం పాట మొత్తము సొమ్మును బ్యాంకులో జమచేయవలెను. 3) ఎట్టి కారణము చూపకనే వేలము ఆపుట, తిరస్కరించుటకు గాని, వేలము నిలిపి వేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 4) వేలం వేసినా బకాయి రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. 5) ఈ వేలము ప్రకటన తదితర ఖర్చులు ఈ క్రింది ఖాతాదారులే భరించవలెను.

వ. నెం.	అకౌంట్ నెం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం గ్రాములలో
1.	180503462001577	శ్రీ మొరిమిశెట్టి పవన్ కుమార్ (లేటు), తండ్రి: సత్యనారాయణ, డి.నెం.4-12, పెదపలకలూరు, గుంటూరు - 522005.	56.00
2.	180503132001315	శ్రీ మొరిమిశెట్టి పవన్ కుమార్ (లేటు), తండ్రి: సత్యనారాయణ, డి.నెం.4-12, పెదపలకలూరు, గుంటూరు - 522005.	39.00

తేది: 18-01-2024 సం/- బ్రాంచి మేనేజర్, లయోలా నగర్ బ్రాంచ్

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

అమ్మకం నోటీసు

రూల్ 8 (6) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002

టూ,
1) శ్రీ ఆలపాటి దేవేంద్ర కుమార్ (అప్లికెంట్) 2) శ్రీమతి ఆలపాటి నాగలక్ష్మి (కో-అప్లికెంట్), చిరునామా : ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2, దివ్య సాయి శ్రీ త్రినాధ్ రెసిడెన్సీ, శ్రీనివాసనగర్, తాడిగడప, ఎపి - 521137
మీ లోని 1వ & 2వ వారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తిని తనఖా ద్వారా మా బ్యాంకు శాఖ నుండి హోమ్ లోన్ పొందినారు. మీలోని 1వ వారు సదరు మొత్తం బ్యాంక్‌కు చెల్లించడంలో విఫలమైనారు. **ది. 28-09-2023 నాటికి ఎన్.పి.ఎ.** అనగా నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది. కావున నిబంధనలు అనుసరించి **ది. 04-10-2023 తేదీన డిమాండు నోటీసు** జారీచేయడమైనది.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు :
కృష్ణా జిల్లా, విజయవాడ పెనమలూరు మండలం, పోరంకి గ్రామం, ఆర్.ఎస్.నెం. 379 వద్ద మొత్తం 506 చ॥గ॥ల విస్తీర్ణంలోని నిర్మించిన సూర్య రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు అవిభక్త వాటా 50.00 చ॥గ॥లతో పాటు ప్లింత్ ఏరియా 800 చ॥అ॥లు, కామన్ ఏరియా 150 చ॥అ॥, పార్కింగ్ ఏరియా 150 చ॥అ॥ల విస్తీర్ణంతో ఫస్ట్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. ఎఫ్-2కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మెట్లు మరియు కారిడార్, **పడమర :** ఫ్లాట్ నెం. ఎఫ్-1, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : అపార్ట్‌మెంట్ షెడ్యూల్ 1వ ఐటమ్ : తూర్పు :** 2వ ఐటమ్ ఆస్తి, **పడమర :** పంచాయితీ బజారు, **దక్షిణం :** టి. సాంబశివరావు గారి ఆస్తి, **ఉత్తరం :** వి. నాగేశ్వరరావు గారి ఆస్తి, **స్థలమునకు హద్దులు : అపార్ట్‌మెంట్ షెడ్యూల్ 2వ ఐటమ్ : తూర్పు :** ఎ. సాంబశివరావుగారి ఆస్తి, **పడమర :** 1వ ఐటమ్, **దక్షిణం :** వి. పాములు గారి ఆస్తి, **ఉత్తరం :** పంచాయితీ రోడ్డు.
సదరు మొత్తం బ్యాంక్‌కు చెల్లించడంలో విఫలమైనారు. కావున బ్యాంక్ యొక్క అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) రూల్ 8 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూలు 2002 ప్రకారం స్వాధీనం చేసుకోవడం జరిగినది.
బ్యాంక్ వారు దిగువ ఆస్తిని అమ్మి తమకు రావలసిన మొత్తం **ది. 04-10-2023 నాటికి రూ. 24,45,923/-** మరియు సదరు మొత్తముపై వడ్డీ, ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా రాబట్టుకొనెదరు. స్వాధీనత నోటీసును రిజిస్టర్ పోస్టు ద్వారా ఋణగ్రహీతల చివరి చిరునామాకు పంపడం జరిగినది. నోటీసు ధృవీకరించబడలేదు. కావున ఈ పత్రిక ప్రకటన ప్రచురించబడుతుంది.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8 (6) క్రింది ఇదే చివరి నోటీసుగా పరిగణించబడుతుంది. ఈ నోటీసు తేది నుండి 30 రోజుల వ్యవధిలో మొత్తం బకాయిని చెల్లించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఇందులో విఫలమైనచో, దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క నిబంధనల ప్రకారం బకాయిని తిరిగి రాబట్టుకొనుటకు వేలం తేదిని నిర్ణయించడం, వేలం నోటీసును ప్రచురించడం మరియు స్థిరమైన సురక్షిత ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.
తేది : 18-01-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి ఆఫీస్ : డి.నెం.40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010. ఫోన్ : 0866-2474781
ఇ-మెయిల్ : vijayawada@canfinhomes.com
CIN No.L85110KA1987PLC008699

ఉద్దేశించిన అమ్మకం నోటీసు
Under Rule 8 (6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002

టు
1) శ్రీ బసవ శంకర్ దేవినేని (దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం.302, షిరిడీ సాయి టవర్స్, కోర పబ్లిక్ స్కూల్ ఎదురుగా, గొల్లపూడి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521225.
2) శ్రీమతి సూర్య లక్ష్మీ దేవినేని (సహ-దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం.302, షిరిడీ సాయి టవర్స్, కోర పబ్లిక్ స్కూల్ ఎదురుగా, గొల్లపూడి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521225.
నెం.1 & 2 దిగువ ఆస్తుల తనఖా ద్వారా మా బ్యాంకు శాఖ నుండి మీలో **నెం.1** కి చెందిన ఆస్తి పై మార్ట్‌గేజ్ ఋణం పొందినారు. సదరు ఋణం **తేది.28.09.2023** నాటికి ఎన్.పి.ఎ. అనగా నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది. అందుచే మీరు **తేది.04.10.2023** నాటి **డిమాండు నోటీసు** ప్రకారం బకాయి మొత్తం చెల్లించవలసినదిగా కోరడమైనది.

స్థిరాస్తి వివరములు
కృష్ణా జిల్లా, కంచికచర్ల సబ్-రిజిష్ట్రీ కంచికచర్ల మండలం, గొట్టుముక్కల గ్రామ పంచాయితీ యొక్క ఆర్.ఎస్.నెం.78/3 వద్ద గల 302.5 చ॥గ॥లు (252.92 చ॥మీ॥లు) విస్తీర్ణంలోని స్థలంతో పాటు ఆర్.సి.సి. భవనం **స్థలం హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** వేముల అంజయ్య గారి ఆస్తి, **దక్షిణం :** షేక్ అబ్బాస్ అలీ గారి ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు.
డిమాండ్ నోటీసు ప్రకారం మీరు బకాయి చెల్లించలేదు. అందుచే దిగువ సంతకందార అయిన అధీకృత అదికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 తో చదివే సెక్షన్ 13(4) యొక్క ప్రొవిజన్ ప్రకారం సెక్యూర్డు స్థిరాస్తులను స్వాధీనం చేసికొన్నారు.
ఇందుమూలంగా కోరునది ఏమనగా లోన్ మొత్తం బకాయిలన్నీ అనగా **తేది.04.10.2023** నాటికి బకాయిలు **రూ.21,60,640/-** దీనితో కాంట్రాక్టు రేటు ప్రకారం అయిన వడ్డీ & ఖర్చులు చెలించవలసినదిగా కోరియున్నారు. ఈ విషయము గురించి మీకు ఆఖరిసారిగా ఇచ్చిన చిరునామాకు రిజిష్టర్డు పోస్టు ద్వారా నోటీసును పంపియున్నాము. అది అందకుండానే తిరిగి వచ్చినది. అందుచే ఈ పత్రికా ప్రకటన జారీ చేయడమైనది.
ఇది ఆఖరిసారిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)లోని రూలు 8(6) ప్రకారం జారీ చేసిన నోటీసు. మీరు ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా పూర్తిగా బకాయి చెలించవలెను. విఫలమైనచో దిగువ సంతకందారు గారు వేలం తేదీ నిర్ణయించెదరు. వేలం నోటీసును ప్రచురించి సెక్యూర్డు స్థిరాస్తులను సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం అమ్మకం చేసి, సెక్యూర్డు బకాయిలను రాబట్టుకొనెదరు.
తేది : 18.01.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

అమ్మకం నోటీసు

రూల్ 8 (6) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002

టూ,
1) శ్రీ ఒగ్గు రాజేష్ (అప్లికెంట్) 2) శ్రీమతి ఒగ్గు దీప్తి (కో-అప్లికెంట్), చిరునామా : 25-1-19/1, 3వ అంతస్తు, సి.ఎస్.ఆర్. రోడ్డు, సీతన్నపేట, గాంధీనగరం, విజయవాడ, ఎపి - 520003
మీ లోని 1వ & 2వ వారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తిని తనఖా ద్వారా మా బ్యాంకు శాఖ నుండి హోమ్ లోన్ పొందినారు. మీలోని 1వ వారు సదరు మొత్తం బ్యాంక్‌కు చెల్లించడంలో విఫలమైనారు. **ది. 28-09-2023 నాటికి ఎన్.పి.ఎ.** అనగా నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది. కావున నిబంధనలు అనుసరించి **ది. 04-10-2023 తేదీన డిమాండు నోటీసు** జారీచేయడమైనది.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు :
కృష్ణా జిల్లా, విజయవాడ, నందమూరి నగర్, మున్సిపల్ వార్డు నెం. 16, డి.నెం. 43-106/1-45, ఆర్.ఎస్.నెం. 23/2 వద్ద మొత్తం 799.25 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన చందమామ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ నందు అవిభక్త వాటా 39.96 చ॥గ॥లతో పాటు ప్లింత్ ఏరియా 788 చ॥అ॥లు, కామన్ ఏరియా 212 చ॥అ॥, స్కూటర్ & కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥ల విస్తీర్ణంతో రెండవ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 304కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు :** గులూరు సుబ్రహ్మణ్యం రాజు గారి ఆస్తి, **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు, **పడమర :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** సాగి పరమేశ్వరమ్మ గారి ఆస్తి.
సదరు మొత్తం బ్యాంక్‌కు చెల్లించడంలో విఫలమైనారు. కావున బ్యాంక్ యొక్క అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) రూల్ 8 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూలు 2002 ప్రకారం స్వాధీనం చేసుకోవడం జరిగినది.
బ్యాంక్ వారు దిగువ ఆస్తిని అమ్మి తమకు రావలసిన మొత్తం **ది. 04-10-2023 నాటికి రూ. 36,95,090/-** మరియు సదరు మొత్తముపై వడ్డీ, ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా రాబట్టుకొనెదరు. స్వాధీనత నోటీసును రిజిస్టర్ పోస్టు ద్వారా ఋణగ్రహీతల చివరి చిరునామాకు పంపడం జరిగినది. నోటీసు ధృవీకరించబడలేదు. కావున ఈ పత్రిక ప్రకటన ప్రచురించబడుతుంది.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8 (6) క్రింది ఇదే చివరి నోటీసుగా పరిగణించబడుతుంది. ఈ నోటీసు తేది నుండి 30 రోజుల వ్యవధిలో మొత్తం బకాయిని చెల్లించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఇందులో విఫలమైనచో, దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క నిబంధనల ప్రకారం బకాయిని తిరిగి రాబట్టుకొనుటకు వేలం తేదిని నిర్ణయించడం, వేలం నోటీసును ప్రచురించడం మరియు స్థిరమైన సురక్షిత ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.
తేది : 18-01-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

అమ్మకం నోటీసు

రూల్ 8 (6) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002

టూ,
1) శ్రీమతి కృష్ణవేణి తోట, భర్త : లేటు తోట శివ కుమార్ మరియు ఇతర చట్టపరమైన వారసులు అందరు. చిరునామా : 14-69, 1వ ఫ్లోర్, సాయి అపార్ట్‌మెంట్స్, ధనేకుల భూషయ్య వీధి, యనమలకుదురు, విజయవాడ, ఎపి - 520007.
మీ లోని 1వ వారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తిని తనఖా ద్వారా మా బ్యాంకు శాఖ నుండి హోమ్ లోన్ పొందినారు. మీలోని 1వ వారు సదరు మొత్తం బ్యాంక్‌కు చెల్లించడంలో విఫలమైనారు. **ది. 29-08-2023 నాటికి ఎన్.పి.ఎ.** అనగా నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది. కావున నిబంధనలు అనుసరించి **ది. 01-09-2023 తేదీన డిమాండు నోటీసు** జారీచేయడమైనది.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు :
కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం, & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 80/1 వద్ద మొత్తం 338.83 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన సాయి బాలాజీ టవర్స్ గ్రూప్ హౌస్ నందు అవిభక్త వాటా 33.8 చ॥గ॥లతో పాటు ప్లింత్ ఏరియా 670 చ॥అ॥లు, కామన్ ఏరియా 70 చ॥అ॥, పార్కింగ్ ఏరియా 70 చ॥అ॥ల విస్తీర్ణంతో ఫస్ట్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-3కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మెట్లు మరియు కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు :** 32 అ॥ వెడల్పు గల పంచాయతీ రోడ్డు, **పడమర :** చుండూరి పుష్పావతి గారి ఆస్తి, **దక్షిణం :** శ్రీ సాయి అంబిక టవర్స్, **ఉత్తరం :** నల్లూరి రంగా గారి ఆస్తి.
సదరు మొత్తం బ్యాంక్‌కు చెల్లించడంలో విఫలమైనారు. కావున బ్యాంక్ యొక్క అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) రూల్ 8 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూలు 2002 ప్రకారం స్వాధీనం చేసుకోవడం జరిగినది.
బ్యాంక్ వారు దిగువ ఆస్తిని అమ్మి తమకు రావలసిన మొత్తం **ది. 01-09-2023 నాటికి రూ. 16,89,680/-** మరియు సదరు మొత్తముపై వడ్డీ, ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా రాబట్టుకొనెదరు. స్వాధీనత నోటీసును రిజిస్టర్ పోస్టు ద్వారా ఋణగ్రహీతల చివరి చిరునామాకు పంపడం జరిగినది. నోటీసు ధృవీకరించబడలేదు. కావున ఈ పత్రిక ప్రకటన ప్రచురించబడుతుంది.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8 (6) క్రింది ఇదే చివరి నోటీసుగా పరిగణించబడుతుంది. ఈ నోటీసు తేది నుండి 30 రోజుల వ్యవధిలో మొత్తం బకాయిని చెల్లించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఇందులో విఫలమైనచో, దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క నిబంధనల ప్రకారం బకాయిని తిరిగి రాబట్టుకొనుటకు వేలం తేదిని నిర్ణయించడం, వేలం నోటీసును ప్రచురించడం మరియు స్థిరమైన సురక్షిత ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.
తేది : 18-01-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

GOVERNMENT OF ANDHRA PRADESH
COLLECTOR'S OFFICE, WEST GODAVARI DIST., BHIMAVARAM
Roc. No. 499/2023/LA-Land Matters, Dt. 11-09-2023
FORM NO. VI(A)
(Under Section 11(1) of Right of Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act - 2018 (30 of 2013 read with Sub Rule (1) of Rule 19) r/w section 10A of amended Act-2018.

PRELIMINARY NOTIFICATION

Whereas it appears to the District Collector, West Godavari District, Bhimavaram that the lands specified in the Schedule below are needed for a public purpose i.e., providing pathway of house sites under **Navaratnalu - Pedalandariki Illu in Kontheru Village of Elamanchili Mandal.** A notice to that effect is hereby given to all to whom it may concern in accordance with the provisions of Section 11(1) of the Right to Fair compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act 2013 (Central Act No. 30 of 2013).
The Social Impact Assessment study is exempted u/s. 10A of Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 30 of 2013 as Amended by Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Act, 2018 (Act No. 22 of 2018).
There are no displaced families due to this land acquisition.
Now, therefore in exercise of the powers conferred under section 12 of the Act, the District Collector, West Godavari, Bhimavaram hereby designates the Sub-Collector, Narasapur his staff and workmen to exercise the powers conferred under the above said section.
Under Section 11 (4) of the Act, no person shall make any transaction or cause any transaction of the land i.e., sale/ purchase etc., or create any encumbrances on such land from the date of this notification without the prior approval of the District Collector, West Godavari / Land Acquisition Officer & Sub-Collector, Narasapur.
Objections to the acquisition, if any, may be filed by the person(s) interested within 60 (Sixty) days from the date of publication of this Notification as provided under Section-15 of the Act before the District Collector, West Godavari / Land Acquisition Officer & Sub-Collector, Narasapur.

SCHEDULE

Name of the Mandal: ELAMANCHILI **Name of the Village: KONTHERU**

Sl. No.	Survey No.	Classification	Total extent Ac. cts	Extent under Acquisition Ac. cts	Name & Address of the person interested	Boundaries				Details of	
						North	South	East	West	Trees	Structure
1	431-1	GD	1.30	0.13	Smt. Tammineedi Pushpavathi W/o. Ramalingeswara Rao	417-2A2, 417-2C2	106 (Kaza)	431-1	415	Coconut -11	Bore Well -1
2	417-2A2	GD	0.08	0.08	Sri Talluri Pullarao S/o (late) Sarvarayudu	417-2E	417-2C2	417-2A2	416	Coconut-5 Jamaoil-1 and Teku-1	Nil
3	417-2C2	GD	0.37	0.0150	Sri Talluri Pullarao S/o. (late) Sarvarayudu	417-2E	431-1	417-2C2	416	Coconut-4	Nil
	Total			0.2250						Coconut-20 Jamaoil-1 and Teku-1	Bore well-1

Sd/- Smt. **P.PRASANTHI,** *IAS,* District Collector, West Godavari, Bhimavaram

మీ కోసం

నెయ్యి ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే అందులో చిన్న బెల్లం ముక్క వేయాలి.

జీవన సౌరభం

ఏ గమ్యానికైనా చాలా దారులు ఉంటాయి. ఏది సరైనదో వెతికి పట్టుకోవడమే జీవితం.

గున్న ఏనుగు సాయం

మధువనమను అడవి యుండె
అందులోన సింహముండె
దానిని వేటాడుటకై
వేటగాడు వచ్చుచుండె.

సింహం వాని చూచినది
వేగమె పారిపోయినది
పొరపాటున గోతిలోన
వెంటనే పడిపోయినది

ఇది గున్న ఏనుగు చూచె
సాయం తలపెట్టదలచె
వెంటనె అది అన్నింటిని
'రండి రండి' అంటు పిలిచె

జంతువులన్ని వచ్చినవి
సింహాన్ని అవి చూసినవి
ఏ ఒక్కటి కదలకుండ
అయ్యో! అనుచు నిలచినవి.

గున్న హస్తి వెళ్ళి కాన
కలప తెచ్చి వేసె లోన
సింహాన్నీ జరుగుమనుచు
మట్టి పోసె బుజ్జి కూన

సింహం పైకి వచ్చినది
ఏనుగు సేవ మెచ్చినది
జంతువులన్ని భయము తోడ
పారిపోవుట చూచినది

ఏనుగు పరుగు తీసినది
సింహం కరిని పిలిచినది
"ఓ బుజ్జీ! భయము వలదు
సాయమెంతొ విలువైనది

నాకు మేలు చేసినావు
చిన్నదానివైన నీవు
చిన్న ప్రాణుల కిక నుండి
నా వలనను లేదు చావు"

ఆ మాట ఏనుగు వినెను
అది కడు సంతోషించెను
మృగరాజా! కృతజ్ఞతలు
వరమునిచ్చినందుకనెను

బుజ్జి హస్తి చేసెనండి
చాల మెప్పు పొందెనండి
పిల్లలార! మంచి పనిని
చేయ కీర్తి వచ్చు నండి.

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
99085 54535.

తేడాలు గుర్తించండి

పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో ఏడు తేడాలు ఉన్నాయి. కనిపెట్టండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

జి.శేఖర్,
9వ తరగతి,
జెడ్.పి.హెచ్.ఎస్, కుల్చారం,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

గాయపడిన బిడ్డ బతికి లేని కుటుంబం

బిడ్డ గుక్కపెట్టి ఏడుస్తుంటే తల్లి హృదయం ఎంత తల్లడిల్లుతుందో.. ఆకలితో ఏడుస్తున్న పిల్ల ఆకలి తీర్చాలని ఎంతలా తపనపడిపోతుందో. పాలు తాపించినా, లాలించినా బిడ్డ ఏడుపు ఆపకపోతే, ఏదైనా దెబ్బ తగిలిందేమోనని ఆతృతగా ఆ వైపు పరుగులు పెడుతుంది. కానీ, అక్కడ గంటల తరబడి గొంతెండిపోయేలా ఏడుస్తున్న పిల్లల ఆకలి తీర్చేందుకు ఏ తల్లీ ముందుకు రావడం లేదు. ఆ పిల్లలకు పాలు తాగించేందుకు కన్నవారెవరూ అక్కడ కనిపించడం లేదు. ఆకలి బాధకు తోడు గాయాలతో నెత్తురోడుతున్న ఆ పిల్లల పక్కనే 'గాయపడిన బిడ్డ, బతికి లేని కుటుంబం' అని రాసి వున్న నేమ్ బోర్డు వేలాడుతోంది. వారంతా గాజా పిల్లలు. మూడు నెలలకు పైగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ యుద్ధంలో వేలాది మంది చిన్నారులు చనిపోగా, బతికి ఉన్న లక్షలాది మంది పిల్లలు వారు.

బాంబుల దాడి, తెగిపడుతున్న కాళ్లు, చేతులు, కుప్పకూలుతున్న భవంతులు, ఒక చోట నుంచి మరో చోటికి పారిపోవడం.. వంటి దృశ్యాలతో గాజా నిండిపోయింది. సున్నిత మనస్కులైన పిల్లల మనసుల్లో ఈ పరిస్థితులు పెను విషాదాన్ని నింపుతున్నాయి. దాడుల్లో చనిపోయిన వారు చనిపోగా, బతికి వున్న పిల్లలు ప్రాణం ఉండీ లేనట్లుగా, జీవచ్ఛవాల్లా బతుకుతున్నారు.

క్షతగాత్రులుగా పడి ఉన్న ఆ చిన్నారుల ఆరోగ్యం కాపాడేందుకు శాయశక్తులా శ్రమించే వైద్య సిబ్బంది అక్కడ ఉన్నారు. అయితే మౌలిక వసతులు లేక, బిడ్డలు పడుతున్న వేదన చూడలేని ఎన్నో హృదయాలు కన్నీరు కారుస్తున్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో వారి శారీరక ఆరోగ్యంపైనే దృష్టిపెట్టలేకపోతున్నారు అక్కడి సిబ్బంది. ఇక మానసిక ఆరోగ్యం గురించి ఆలోచించేవారేరి? ఇప్పుడు అక్కడ ఇదే అతి పెద్ద సమస్య.

12 ఏళ్ల ఫెనా జడిలి శూన్యంలోకి అలా చూస్తూ ఉంటోంది. 'మా చెల్లి కొన్ని వారాలుగా ఇలాగే ఉంటోంది. ఆమె చిరునవ్వు నవ్వి చాలా కాలమైంది. డిసెంబరు 28న మేమంతా దక్షిణ గాజాని విడిచి ఇక్కడికి వచ్చాం' అంటూ ఫెనా సోదరి చెబుతోంది. ఫెనాతో పాటు ఆమె ముగ్గురు సోదరీమణులు ప్రస్తుతం దక్షిణ గాజాలో వాళ్ల బంధువుల ఇంట్లో తలదాచుకుంటున్నారు. సెంట్రల్ గాజాలో ఓ శరణార్థ శిబిరంలో కొన్నేళ్లుగా ఫెనా కుటుంబం నివసిస్తోంది. నిత్యం సంఘర్షణలతో కొట్టుమిట్టాడే గాజాలో శరణార్థ శిబిరాలే శాశ్వత నివాసాలుగా మారిపోతాయి. ఇప్పుడు తాజా పరిస్థితుల్లో ఆ ప్రాంతాన్ని కూడా ఖాళీ చేయమని అధికారులు చెప్పారు. దీంతో లక్షలాది మంది ఒక చోట నుంచి మరో చోటికి తరలిపోతున్నారు.

'ఇక్కడికి వచ్చాక బాంబు మోతలతోనే మాకు తెల్లారుతోంది. మా చెల్లి ఫెనా ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటోంది. ఇంతకు ముందు తను అలా లేదు. రాత్రుళ్లు నిద్ర పోవడం లేదు. ఉన్నఫళంగా ఉలికి ఉలికి పడుతోంది' అంటూ ఫెనా మరో సోదరి రాజా అంటోంది. గాజాలో ఇప్పటి వరకు 19 లక్షల మంది స్థానభ్రంశం చెందారు. వారిలో సగానికి పైగా చిన్నారులే ఉన్నారు.

ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన 155 శరణార్థ శిబిరాల్లో వలస వచ్చిన 12 లక్షల మంది ఆశ్రయం పొందుతున్నారు. రెండు లక్షల మంది పాఠశాలలు, కల్యాణ మండపాలు, ఆస్పత్రుల్లో తలదాచుకున్నారు. వేలాదిమంది రోడ్ల మీదే సేద తీరుతున్నారు.

విపరీతమైన చలి, మృగ్యమైన ఆరోగ్య సేవలు, నీటి కొరత, పారిశుధ్య లోపం కారణంగా నవజాత శిశువులు తీవ్రంగా అనారోగ్యాల బారిన పడుతున్నారు. వీటిన్నింటి మధ్య ఆ పిల్లల మానసిక ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటోంది. యుద్ధం మొదలవ్వక ముందు అంటే 2022లో ఓ స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వేలో గాజా వ్యాప్తంగా 80 శాతం మంది చిన్నారుల మానసిక ఆరోగ్యం దెబ్బతిందని పేర్కొంది. గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దీర్ఘకాల యుద్ధం కారణంగా పిల్లలు విపరీత ఒత్తిడికి గురవుతున్నారని చెప్పింది. వారిలో సగానికి పైగా చిన్నారులు ఆత్మహత్య ఆలోచనలతో ఉన్నారని కూడా ఆందోళన చెందింది. ప్రస్తుత పరిస్థితిలో ఆ బిడ్డల వేదన ఇంకెంత రెట్టింపైందో..

శరణార్థులను ఆదుకునేందుకు గాజా వ్యాప్తంగా అనేక స్వచ్ఛంద సంస్థలు ఎప్పుడూ తలమునకలై ఉంటాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అవేమీ వాటి కార్యకలాపాలు కొనసాగించ లేకపోతున్నాయి. ఇక్కడి ప్రజలు నిలకడగా ఒక చోట ఉండడం లేదు. ముఖ్యంగా అక్టోబరు 7న యుద్ధం మొదలైన నాటి నుండి పరిస్థితి మరింత దిగజారింది.

అక్టోబరు చివరి నాటికి 20 నెలల హబూబ్ నివాసం ఉంటున్న ప్రాంతంలో ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపించింది. ఆ దాడిలో హబూబ్ కుటుంబమంతా ప్రాణాలు విడిచారు. మరుసటి రోజు ఉదయం పక్కింటి పైకప్పు శిథిలాల్లో తీవ్ర గాయాలతో హబూబ్ కనిపించాడు. అతన్ని ఆస్పత్రిలో చేర్చిన దగ్గర నుండి ఏడుపు ఆపడం లేదు. కమల్ ఓడ్వాన్ హాస్పటల్లో హబూబ్ గాయాలకు చికిత్స చేస్తున్నారు. ఆ బాధ తాళలేక గుక్కపెట్టి ఏడుస్తున్న ఆ చిన్నారిని ఓదార్చేందుకు తన వారెవరూ బతికిలేరు. హబూబ్ ఉన్న మంచానికి 'గాయపడిన చిన్నారి, బతికి లేని కుటుంబం' అన్న నేమ్ బోర్డు తగిలించారు. అలాంటి బోర్డులు ఆ వార్డులోని పిల్లలందరి మంచాలకు వేలాడదీశారు. ఆ పిల్లలకు వైద్యం చేస్తున్నప్పుడు వైద్య సిబ్బంది కళ్ల నుండి ఆగకుండా కన్నీరు కారుతూనే ఉంది.

శరణార్థ శిబిరాల్లో తలదాచుకుంటున్న చిన్నారుల పరిస్థితి మరోలా ఉంది. మానసిక ఒత్తిడితో ఆ పిల్లలు కళ్ల నిండా దైన్యం నింపుకుని ఉంటున్నారు. వారి ఆవేదన తీర్చే మార్గం అక్కడెవరికీ తెలియడం లేదు. 'ఇక్కడ తలదాచుకున్న చిన్నారుల్లో చాలామంది నిద్రలో పక్క తడుపుతున్నారు. చిన్న చిన్న శబ్దాలకు కూడా విపరీతంగా భయపడిపోతున్నారు. ఆడుతూ, పాడుతూ తిరగాల్సిన పిల్లలు ఏదో కోల్పోయినట్లు, నిస్తేజంగా ఉంటున్నారు' అంటున్నారు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓ శరణార్థ శిబిరంలో సేవలు అందిస్తున్న సామాజిక కార్యకర్త హనీన.

'మా ముందు ఒకటే లక్ష్యం వుంది. ఆస్పత్రికి వచ్చేవారి ప్రాణాలు రక్షించడమే కీలకంగా పనిచేస్తున్నాం. అంతకుమించి వారి మానసిక ఆరోగ్యంపై ఆరా తీసే తీరిక ఇప్పుడు ఎవరికీ లేదు' అంటున్నారు వైద్య సేవలు చేస్తున్న డాక్టర్ సంతోష్ కుమార్. మానసిక ఒత్తిడిని దూరం చేసే విభాగంలో పనిచేస్తున్న సంతోష్ ఇప్పుడు పూర్తికాలం క్షతగాత్రులను నయం చేసే పనిలో గడుపుతున్నారు.

ముందస్తు జననాలతో నవజాత శిశువుల ఆరోగ్యం కూడా ప్రమాదంలో పడింది. వారికి వైద్యం చేసే సౌకర్యాలు ఇక్కడ లేవు. దీనికి తోడు జనవరి 5న ఐక్యరాజ్యసమితి పిల్లల విభాగం చేసిన సర్వేలో రెండేళ్ల లోపు చిన్నారుల్లో 96 శాతం మంది తీవ్ర ఆకలితో అల్లాడిపోతున్నారు. దీంతో పోషకాహార లోపంతో బాధపడే చిన్నారుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. పిల్లల జీవితంలో బాల్యం చెరగని ముద్ర వేస్తుంది. గాజా పిల్లల జీవితాల్లో మాత్రం అది ఓ చేదు జ్ఞాపకం.

మెరుగవుతున్న తమ్మినేని ఆరోగ్యం

- వెంటిలేటర్‌ను తొలగించిన వైద్యులు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం మెరుగు పడుతోంది. గురువారం ఆయనకు వెంటిలేటర్‌ను తొలగించారు. ఆయన సొంతంగానే శ్వాస తీసుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. డాక్టర్లు, పార్టీ నాయకులతో మెల్లగా మాట్లాడుతున్నారు. బిపి, పల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. కిడ్నీ పనితీరు మెరుగుపడుతోందని, గుండె కొట్టుకోవడంలో మార్పు వచ్చిందని వైద్యులు తెలిపారు. ఆయన ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళనా అవసరం లేదని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న తమ్మినేని మంగళవారం నుంచి హైదరాబాద్‌లోని ఎఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.

తమ్మినేని కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రుల పరామర్శ

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆస్పత్రికి వచ్చి తమ్మినేని పరామర్శించి ఆయన ఆరోగ్యంపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తమ్మినేని సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని, ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాక్షించారు. తమ్మినేనిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

తమ్మినేనికి సిపిఎం ఎపి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పరామర్శ

గత మూడు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ్మినేని వీరభద్రంను సిపిఎం ఎపి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పరామర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని ఎఐజి ఆసుపత్రికి వెళ్లి తమ్మినేనిని పరామర్శించిన శ్రీనివాసరావు, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ డిఎన్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. తమ్మినేని కుటుంబ సభ్యులను కూడా కలసి ఆయన మాట్లాడారు.

చెరుపల్లి, వెంకట్ తదితరుల పరామర్శ

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, బి.వెంకట్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పోతినేని సుదర్శన్, చుక్క రాములు తదితరులు గురువారం తమ్మినేని వీరభద్రంను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

కేరళలో అతి తక్కువ పేదరికం

- ఎల్‌డిఎఫ్ హయాంలో భారీగా తగ్గిన వైనం
- ఆంధ్రప్రదేశ్‌లో 4.19 శాతం
- నీతి ఆయోగ్ నివేదిక

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోనే అతి తక్కువ పేదరికం ఉన్న రాష్ట్రంగా కేరళ నిలిచింది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం.. 2022-23లో కేరళ జనాభాలో 0.48 శాతం మంది మాత్రమే పేదలు ఉన్నారు. 2005-06లో కేరళ జనాభాలో 12.31 శాతం మంది పేదలు ఉండగా, అది 0.48 శాతానికి తగ్గింది. సిపిఎం నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ హయాంలో పేదరికాన్ని తగ్గించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టారు. దీంతో, పేదరికం గణనీయంగా తగ్గింది. పోషకాహార లభ్యత, శిశు మరణాల రేటు, విద్య, పారిశుధ్యం, విద్యుత్తు, నివాసం, వంట ఇంధనం, బ్యాంకు ఖాతా వంటి ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని పేదరిక స్థాయిని నీతి ఆయోగ్ లెక్కించింది. బీహార్ (26.59 శాతం), మేఘాలయ (25.46 శాతం), ఝార్ఖండ్ (37.08 శాతం), ఉత్తరప్రదేశ్ (17.40 శాతం), మధ్యప్రదేశ్ (15.01 శాతం) పేదరికంలో అగ్రస్థానంలో ఉన్నాయి. తెలంగాణలో 3.76 శాతం పేదలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 4.19 శాతం ఉన్నారు.

సడెన్ డెత్‌లో ఓడిన అమ్మాయిలు

- ఫైనల్‌కు జర్మనీ, అమెరికా
- 3వ స్థానానికి జపాన్‌తో భారత్ ఢీ

రాంచీ: ఎఫ్ఐహెచ్ మహిళల హాకీ ఒలింపిక్స్ క్వాలిఫయర్ సెమీఫైనల్లో పటిష్ఠ జర్మనీతో చివరి నిమిషం వరకు పోరాడిన భారత మహిళల జట్టుకు రాశ తప్పలేదు. నాలుగు క్వార్టర్లు ముగిసేసరికి 2-2గోల్స్‌తో జర్మనీతో సమంగా నిలిచిన అమ్మాయిలు.. షూటౌట్‌లోనూ 3-3గోల్స్‌తో సమం చేసి అద్భుతంగా పుంజుకొన్నారు. కానీ సడెన్ డెత్‌లో భారత క్రీడాకారిణి గోల్ చేయడంలో విఫలం కాగా.. జర్మనీ గోల్ చేసి ఫైనల్‌కు చేరడంతోపాటు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఇక మ్యాచ్ ప్రారంభంలో గ్రాడ్ ఫిల్లర్ దీపిక ఆగోల్ చేసి భారత్‌కు 1-0 ఆధిక్యతను సంపాదించింది. దీంతో తొలి క్వార్టర్ ముగిసే సరికి భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. ఇక రెండో క్వార్టర్ ముగియడానికి మూడు నిమిషాల ముందు జర్మనీ ఒక గోల్ చేసింది. జర్మనీ తరపున ఛార్లొటే ఈ గోల్ కొట్టింది. నాల్గో క్వార్టర్‌లో ఇరుజట్లు ఒక్కో గోల్ కొట్టాయి. జర్మనీ క్రీడాకారిణులు కొట్టిన మూడో షూటౌట్‌ను భారత హాకీ కెప్టెన్ సవిత అద్భుతంగా అడ్డుకోవడంతో భారత్ 1-2గోల్స్ ఆధిక్యతలో నిలిచింది. దీంతో రెండు అర్ధభాగాల సమయం ముగిసేసరికి ఇరుజట్లు 2-2గోల్స్‌తో సమంగా నిలిచాయి. దీంతో ఫలితాంకి షూటౌట్‌లకు దారితీసింది. షూటౌట్‌లో ఇరుజట్లు 3-3గోల్స్‌తో సమంగా నిలిచాయి. దీంతో ఫలితం సడెన్ డెత్‌కు దారి తీసింది. సడెన్ డెత్‌లో సంగీత గోల్ కొట్టడంలో విఫలం కాగా జర్మనీకి చెందిన జిమెర్మన్ గోల్ చేయడంతో భారత్ ఓటమిపాలైంది. 2006నుంచి జర్మనీతో ముఖాముఖి పోరులో భారత్ 4మ్యాచుల్లో ఓడి మరో 2మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. మరో పోటీలో అమెరికా జట్టు 2-1గోల్స్ తేడాతో జపాన్‌ను చిత్తుచేసి ఫైనల్‌కు చేరింది. సెమీస్‌లో గెలుపుతో జర్మనీ, అమెరికా జట్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాయి. ఆదివారం జరిగే 3వ స్థానం పోటీలో భారతజట్టు జపాన్‌తో తలపడనుంది. ఆ మ్యాచ్‌లో గెలిస్తేనే భారత్‌కు పారిస్ ఒలింపిక్ బెర్త్ దక్కనుంది.

యువ క్రికెటర్ల సత్తాకు పరీక్ష

నేటినుంచి ఐసిసి అండర్-19 ప్రపంచకప్ టోర్నీ

జొహన్నెస్‌బర్గ్: అంతర్జాతీయ క్రికెట్‌మండలి (ఐసిసి) అండర్-19 ప్రపంచకప్ టోర్నీ దక్షిణాఫ్రికా వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. 16జట్ల మధ్య జరిగే మెగా సంగ్రామం నేడు దక్షిణాఫ్రికా-వెస్టిండీస్ జట్ల మధ్య జరిగే తొలి పోరుతో ప్రారం భం కానుంది. మరోవైపు భారత జట్టు తన తొలి గ్రూప్ లీగ్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో 20న తలపడనుంది. ఈ టోర్నీలో పాల్గొంటున్న 16 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. భారతజట్టు డిఫెండింగ్ ఛాంపియన్ హోదాతోపాటు ఈ టైటిల్‌ను రికార్డుస్థాయిలో ఐదుసార్లు చేజిక్కించుకొని దుర్భేద్య ఫామ్‌లో ఉంది. భారత జట్టుకు రాజస్తాన్‌కు చెందిన ఉదయ్ సహరన్ సారథ్యం వహిస్తున్నాడు. షెడ్యూల్ ప్రకారం అండర్ 19 వరల్డ్ కప్‌కు శ్రీలంక ఆతిథ్యమివ్వాల్సి ఉన్నా.. ఇటీవల లంక క్రికెట్ బోర్డును ఐసిసి రద్దు చేయడంతో వేదిక దక్షిణాఫ్రికాకు మారింది. ఈసారి మెగా టోర్నీ నియమాల్లో ఐసిసి మార్పులు చేసింది. గ్రూప్ దశలో ఎక్కువ విజయాలు సాధించిన జట్లు సూపర్ సిక్స్ స్టేజ్‌కు అర్హత సాధిస్తాయి. అనంతరం సెమీస్ బెర్త్ కోసం రెండు గ్రూప్‌ల్లోని ఆరు జట్లు పోటీపడతాయి.

గ్రూప్-ఎ : భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, అమెరికా
గ్రూప్-బి : ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, స్కాట్లాండ్..
గ్రూప్-సి : ఆస్ట్రేలియా, శ్రీలంక, నమీబియా, జింబాబ్వే
గ్రూప్-డి : అఫ్గనిస్థాన్, పాకిస్థాన్, న్యూజిలాండ్, నేపాల్

భారతజట్టు: ఉదయ్ శంకర్(కెప్టెన్), సౌమీకుమార్ పాండే(వైస్ కెప్టెన్), అవనీశ్ రావు, ఇన్నేశ్ మహాజన్(వికెట్ కీపర్లు), అర్షిన్ కులకర్ణి, ఆదర్శ్ సింగ్, రుద్ర మయుర్ పాటిల్, సచిన్ ధాస్, ప్రియాన్షు మోలియా, ముషీర్ ఖాన్, మురుగన్ అభిషేక్, ధనుష్ గౌడ, ఆరాధ్య శుక్లా, రాజ్ లింబని, నమన్ తివారి బ్యాకప్ ప్లేయర్స్: దిగ్విజయ్ పాటిల్, జయంత్ గోయట్, విఘ్నేశ్, కిరణ్ ఛోర్మలే.

రైబకినా, పెగూలా ఔట్..

ఆస్ట్రేలియన్ ఓపెన్

రైబకినాను చిత్తుచేసిన బ్లింకోవా

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సంచలనాలు నమోదయ్యాయి. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ రెండోరౌండ్ పోటీలో టైటిల్ ఫేవరెట్, 2వ సీడ్, కజకిస్తాన్‌కు చెందిన రైబకినాకి తోడు 5వ సీడ్ పెగూలా(అమెరికా) అనూహ్యంగా అన్‌సీడెడ్ క్రీడాకారిణుల చేతిలో ఓడారు. హోరాహోరాగా సాగిన రెండోరౌండ్ పోటీలో రైబకినా 4-6, 6-4, 6-7(20-22)తో బ్లింకోవా(రష్యా) చేతిలో పరాజయాన్ని చవిచూడగా.. పెగూలా 4-6, 2-6తో బరెల్(ఫ్రాన్స్) చేతిలో ఓటమిపాలైంది.

రెండోరౌండ్‌లో నాగల్ ఓటమి, బోపన్న జోడీ ముందుకు..

పురుషుల సింగిల్స్ రెండోరౌండ్ పోటీలో భారత సంచలనం సుమిత్ నాగల్ పోరాటం ముగిసింది. తొలిరౌండ్‌లో 31వ ర్యాంకర్‌కు ఝలక్ ఇచ్చి రెండోరౌండ్‌కు చేరిన నాగల్.. గురువారం రెండోరౌండ్ పోటీలో తొలుత ఒక సెట్‌ను చేజిక్కించుకొని ఆశలు రేపినా.. ఆ తర్వాత వరుసగా మూడు సెట్లను కోల్పోయి మ్యాచ్‌ను చేజార్చుకున్నాడు. రెండోరౌండ్‌లో సుమిత్ 2-6, 3-6, 5-7, 4-6తో చైనాకు చెందిన జె.సి. షాంగ్ చేతిలో ఓడాడు. ఇక టైటిల్ ఫేవరెట్, 2వ సీడ్, స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ మూడోరౌండ్‌కు చేరాడు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో అల్కరాజ్ 6-4, 6-7(3-7), 6-3, 7-6(7-3)తో లెరెంటో సొనేగో(ఇటలీ)పై గెలిచాడు. ఇక 13వ సీడ్ డిమిట్రోవ్(బల్గేరియా) 6-3, 6-2, 4-6, 6-4తో కొక్కినకిస్(ఆస్ట్రేలియా)ను ఓడించారు. పురుషుల డబుల్స్‌లో రోహన్ బోపన్న-మాథ్యూ ఎబ్డెన్ జోడీ రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. హోరాహోరీగా సాగిన తొలిరౌండ్ పోటీలో 7-6(7-5), 4-6, 7-6(7-2)తో ఆస్ట్రేలియా డబుల్స్ జంట డక్‌వర్త్, మార్క్ పోల్మన్స్‌లను చిత్తుచేశారు. మరో పోటీలో భారత్ అనిరుద్ చంద్రశేఖర్-విజయ్ సుందర్ జంట 3-6, 4-6తో ఫ్రాన్స్ జంట చేతిలో పరాజయాన్ని చవిచూశారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఫిలింనగర్‌లోని విగ్రహం వద్ద ఆయన కుటుంబ సభ్యులు గురువారంనాడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ సినీ రంగం ద్వారా ప్రపంచానికి, తెలుగు వ్యాప్తి కోసం ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారన్నారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు నందమూరి మోహన్‌కృష్ణ, మోహన రూప, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఎఫ్ఎన్‌సిసి సెక్రటరీ మోహన్ ముళ్ళపూడి, మాజీ కార్పొరేటర్ కాజ సూర్యనారాయణ తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సురేష్ గోపి కుమార్తె వివాహం

మళయాళ అగ్రనటుడు, మాజీ ఎంపి సురేష్‌గోపి కుమార్తె వివాహం కేరళలోని త్రిశూర్ జిల్లా గురవాయూర్‌లోని శ్రీ కృష్ణుని ఆలయంలో ఘనంగా జరిగాయి. ప్రధాన మోదీతోపాటు అగ్రనటులు మమ్ముట్టి, మోహన్‌లాల్, దిలీప్, జయరామ్, ఖుష్బూ తదితరులు హాజరయ్యారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68